నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శనివారం | నవంబర్ 09. 2024 | www.navatelangana.com

నేడు, రేపు ఓటర్ నమోదుకు ప్రత్యేక డ్రైవ్

- జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి విజయేందిర బోయి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



ఓటర్ గా నమోదుకు నేడు,రేపు(నవంబర్ 9,10 తేదీలలో)బూత్ స్థాయిలో ప్రత్యేక క్యాంప్ లు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి విజయేందిర బోయి ఒక్క ప్రకటనలో తెలిపారు.జనవరి 1, 2025 నాటికి 18 సం.లు నిండిన ప్రతి అర్హులైన వారు ఓటర్ గా నమోదు చేసుకో వడానికి మరో అవకాశం అని,ఓటర్ జాబితా లో తమ పేరు ఉందో ఓటర్ చెక్ చేసుకొని, ఓటర్‌గా పేరు లేకుంటే ఫారం 6 ద్వారా పోలింగ్ బూత్ లో ఉన్న బిఎల్ఓ దగ్గర నమోదు చేసుకోవాలని అన్నారు.పోలింగ్ బూత్ లలో నవంబర్ 9,10 తేదీల్లో బూత్ స్థాయి అధికారులు ఉదయం 10 గంటల నుండి అందుబాటులో ఉంటారని కలెక్టర్ అన్నారు.అన్ని పోలింగ్ బూత్ లలో ఫారం 6,7,8,8న దరఖాస్తులు బీఎల్.ఓ.ల దగ్గర అందుబాటులో వుంటాయన్నారు. 18సం.లునిండిన వారు రెండు కలర్ పాస్ పోర్ట్ సైజ్ ఫోటో లు,నివాస, వయస్సు ధృవీకరణ పత్రం తీసుకొని రావాలన్నారు. ఆన్‌లైన్ లో www.nvsp.in వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.ఓటర్ నమోదు సమాచారం కొరకు 1950 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి సమాచారం తెలుసు కోవచ్చని ఆమె తెలిపారు.

ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం



నవతెలంగాణ రాజాపూర్

రాజాపూర్ మండలంలో ఫల్లుగుట్ట గ్రామపంచాయతీలోని మెత్తల్ తండాకి చెందిన నేనవత్ నందు నాయక్ కూతురు దేవిశ్రీ వివాహానికి రూ.10వేల రూపాయల ఆర్థిక సహాయన్ని బీఆర్ఎస్ యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డి అందించారు. కార్యక్రమంలో రఘునందన్, బాలు, శ్రీను, హతీరామ్, శ్రీను, గోపాల్, కిషన్, నానూ తండా వాస్తవ్యులు భారాస పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్కొండ, తీగలపల్లి ,ఫీడర్లకు విద్యుత్ సరఫరా అంతరాయం

- ఏఈ సంతోష్

నవతెలంగాణ- నవాబ్ పేట

మండల పరిధిలోని కార్కొండ ,తీగలపల్లీ గ్రామ సమీపంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ ల పరిధిలో ఉన్న ప్రజలకు రెండు గంటల పాటు విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని ఏఈ సంతోష్ తెలిపారు.కార్కొండ సబ్‌స్టేషన్ లోని కార్కొండ ఫీడర్, తీగలపల్లి సబ్ స్టేషన్ లోని రైస్ మిల్ ఫీడర్ నందు 09-11-2024 శనివారం ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు,మధ్యాహ్నం02:00 గంటల నుండి 04:00 వరకు వరకు మరమత్తుల కారణంగా కరెంట్ నిలిపి వేయడం జరుగు తుందన్నారు. కార్కొండ , తీగలపల్లి గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.

స్టాక్ మార్కెట్ మోసాలతో అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై

నవతెలంగాణ-నవాబ్ పేట



స్టాక్ మార్కెట్ మోసాలతో అప్రమత్తంగా ఉండాలని ఎస్సై విక్రమ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యలో సోషల్ మీడి యా ద్వారా కొందరు సైబర్ నేరస్తులు స్టాక్ మార్కెట్ పెట్టుబడి లాభాలు పొంద వచ్చు అనే ఆశ చూపించి ఆప్‌ల పేరుతో మొదటగా తక్కువ పెట్టుబడి పెట్టించి లాభాలను చూపిస్తారని తెలిపారు. మరింత పెట్టుబడి పెడితే మరింత లాభాలే రావచ్చు అని ఆశ చూపించి పెద్దగా పెట్టుబడి పెట్టేలా ప్రలోభ పెడుతూ ఎక్కువగా పెట్టుబడి పెట్టిన తర్వాత సర్వం లాగేసి ముఖం చాటేస్తారు ఇలా మోసాలకు పాల్పడే యాప్ లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.ఆన్‌లైన్‌లో మోసాలకు మోసపోవద్దని తెలిపారు.

నూతన గృహ ప్రవేశానికి మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే హాజరు



నవతెలంగాణ- నవాబ్ పేట

నవాబుపేట్ మండల కేంద్రములో బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మేండే శ్రీను నూతన గృహప్రవేశ కార్యక్రమానికి మాజీ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి మాజీ మంత్రి లక్ష్మారెడ్డి హాజరై ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బోయపల్లి యాదవ్ భవనంలో ఏర్పాటుచేసిన పెళ్లి వేడుక లో పాల్గొన్నారు. నవాబుపేట మండల పరిధిలోని తిమ్మాయపల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్ (ఆర్మీ) వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాడెమోని నర్సింహులు మాజీ జడ్పీటీసీ రవిందర్ రెడ్డి మెండె అంజయ్య మెండె లక్ష్మయ్య బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

నిండు గర్భిణీ మృతి

నవతెలంగాణ- నవాబ్ పేట

మండల పరిధిలోని లోకిరేవు గ్రామానికి చెందిన వివాహిత నిండు గర్భవతి శశికళ (29). మృతి చెందిన సంఘటన ఆ గ్రామంలో తీవ్ర కలకలం సృష్టించింది.సంఘటన వివరాలు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం లోకిరేవు గ్రామానికి ఎరుకలి శివతో శశికళ కు వివాహం జరిగింది.వారికి మొదటి కూతురు పుట్టిన కొన్ని రోజులకే మృతి చెందిందన్నారు. మరోక సంవత్సరం కూతురు ఉందని ప్రస్తుతం 7నెలల గర్భవతి అని స్థానికులు చెబుతున్నారు. మృతికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు.ఈ విషయం పై స్థానిక పోలీసులను అడుగగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి కి తరలించినట్లు చెప్పారు.

రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత ను సన్మానం

నవ తెలంగాణ- వెల్దండ



ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన కల్వ సుజాతను నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్పొరేషన్ చైర్మన్‌గా ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి కల్మిచర్ల రమేష్ , కోశాధికారి శివ జగదీశ్వర్, అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, జిల్లా ప్రచార కార్యదర్శి మిరియాల రాజయ్య, ఉప్పు అంజనేయులు , జూలూరి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి గంప శ్రీనివాస్, జిల్లా రాజకీయ కమిటీ వాస శేఖర్, జిల్లా నాయకులు గోవింద్ శ్రీను, గంధ రవి, సంబు ముత్యాలు, కొండూరి కృష్ణయ్య , గుబ్బ, కిషన్ ,జూలూరి వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షల కార్డుల ఆవిష్కరణ

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్



సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా అల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన జన్మదిన శుభాకాంక్షల కార్డులను శుక్రవారం జిల్లా కేంద్రంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్, కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ ఆవిష్క రించారు. సొసైటీ సభ్యులను ఆయన అభినందించారు. సొసైటీ అధ్యక్షులు జహంగీర్ బాబా మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి6నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. మెయిల్ ద్వారా సీఎం కార్యాల యానికి శుభాకాంక్షల కార్డుతోపాటు వినతిపత్రాన్ని పంపించడం జరిగిందన్నారు. మైనార్టీలకు ప్రతి రంగంలో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో ఉర్దూభాషను అమలు చేయాలని, జిల్లా కేంద్రంలో ముస్లింల స్మశానవాటికల కోసం స్థలాలు కేటాయించాలని, ఉర్దూ మీడియం పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు.కార్యక్రమంలో సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు జహంగీర్ బాబా, మహ్మద్ యాఖూబ్ తదితరులు పాల్గొన్నారు.

కర్పొరేట్ కబంధ హస్తాల్లో

వ్యవసాయరంగం

- అప్రకటిత వ్యవసాయ చట్టాల అమలు
- పట్టణీ కరణలో పెరుగుతున్న పేదల సమస్యలు
- రానున్న కాలంలో ఉద్యమాలను మరింత బలోపేతం చేస్తాం
- సీపీఐ(ఎం) 20వ మహాసభలో నాయకులు







నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి /జడ్చర్ల

కేంద్రంలో బీజేపీ అధికారం చేపట్టిన తర్వాత శరవేగంగా వ్యవసాయ రంగం కార్పొరేటు కబంద హస్తాల్లోకి వెల్లు తుందని సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ. సాగర్ అన్నారు,శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా సీపీఐ(ఎం) 20వ మహాసభలు జడ్చర్ల పట్టణంలోని అంబేద్కర్ బవన్ ఆవరణలో ప్రారంభమైయ్యాయి. మొదట కంచ లింగ మణెమ్మ పంక్షన్‌హాల్ నుంచి అంబెద్కర్ భవన్ వరకు భారీర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కార్యదర్శి



ఎ. రాములు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ. సాగర్,జాన్‌వెస్లీ మాట్లా డుతూ. రైతు వ్యతిరేక బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలను పోరాటాల ద్వారా వెనక్కి నెట్టగలి గామన్నారు. అయతే వాటిని అప్రకటితంగా వ్యవసాయ చట్టాలను అమలు చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తు న్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పాలకులు అవలంబిస్తున్న విధానాల వల్ల ఏడాది కాలంలో 15 వేల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆయన అన్నారు.ఎరువుల సబ్సీడీలో రూ. 25 వేల కోట్లను కోత విధించిందన్నారు.అన్నం పెట్టే రైతులపై బారలు వేస్తూ... 14 లక్షల కోట్లు బడా పారిశ్రామిక వెత్తలకు పంచి పెట్టారని ఆయన అన్నారు. జెమిలీ ఎన్నికలు మన దేశంలో అమలు కావడం సాధ్యం కాదన్నారు. జెమిలీ ముసుగులో అధ్యక్ష తరహా పాలన తెచ్చే యోచనలో బీజేపీ ఉందన్నారు. పార్లమెంట్‌లో చర్చ లేకుండానే జెమిలీ ఎన్నికల విధానాన్ని ఎలా అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు ఆర్ వెంకట్ రాములు, నారాయణపేట జిల్లా కార్యదర్శి వెంకట్‌రాంరెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లెగోపాల్, కురుమూర్తి, చంద్రకాంత్, పద్మ సీనియర్ నాయకుల ఆర్.రాంరెడ్డి, నాయకులు సత్తయ్య, దీప్లానాయక్, జగన్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరిచారు

సీపీఐ(ఎం)రాష్ట్ర కమిటీ సభ్యులు జయలక్ష్మి

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరిచి పోయిందన్నారు. రుణమాఫి, 2వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఫించన్ల పెంపు తధితర వాటిని అమలు చేయకపోతే ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని హెచ్చరించారు. రానున్న కాలంలో ఉద్యమాలు తీవ్ర తరం చేస్తామన్నారు. ఏళ్లతరబడి కనీస వేతన చట్టం అమలు కోసం పోరాటాలు చేసినా పాలక వర్గాలు స్పందించడం లేదన్నారు. శ్రామికులు, కూలీలు, చిరుద్యోగుల కోసం వేతన చట్టం తీసుకరావాలని కోరుతుంటే లేబర్‌కోడ్‌లు తెచ్చి హక్కులు లేకుండా చేస్తున్నారని ఆమె అగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగ బద్రత అడిగితే ఉద్యోగాలు ఊడ బెరుకుతున్నారన్నారు. దేశంలో పదేళ్లుగా మోడి ప్రభుత్వం అప్రజాస్వామిగా కొనసాగుతున్నదన్నారు. మహిళలపై దాడులు పెరిగిపోతున్నాయని ఉద్యోగాల ఊసే లేదని ప్రయివేటీకరణ ముసుగులో కేంద్రం ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నదని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. రిజర్వేషన్ లేని వ్యవస్థ కోసం కేంద్రం తహతహ లాడుతున్నదని అన్నారు. ఈ దేశంలో బీజేపీ ఆర్‌ఎస్‌ఎస్ మత చిచ్చు మంటను లేపి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని ఆయన అన్నారు. దోపిడి కోసం కులాలు మతాల మధ్య చిచ్చు లేపుతున్నారని ఆమె అన్నారు.



అర్బన్‌గా మారి పన్నులు వసూలు చేస్తున్నారు

సీపీఐ(ఎం) మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి ఎ. రాములు

జిల్లాను అర్బన్ గా ప్రకటించిన పాలకులు సమస్యల పరిష్కారం చేయడం లేదన్నారు. అర్బన్‌గా మారి పన్నులు వసూలు చేయడం తప్ప సమస్యల పరిష్కారం కోసం ఏమాత్రం పనిచేయరని అన్నారు. జడ్చర్ల నియోజకవర్గం కార్మికులకు కేంద్రంగా ఉందని ఇక్కడ పనిచేస్తున్న కార్మికులు ఇతర రాష్ట్రాల వారే అధికంగా అన్నారు. నీళ్లువస్తాయని నమ్మించి సాగు భూములు తీసుకొని ప్రాజె క్టులు పూర్తి చేయకపోవడంతో రైతులకు ఉపాధి లేకుండా పోయిందన్నారు. కర్వేనా పూర్తయ్యి ఉద్దండాపూర్ 70 శాతం పనులు జరిగాయని వెంటనే నీటిని పూర్తి చేసి సాగుభూములకు నీటిని విడవాలని ఆయన డిమాండ్ చేశారు.



సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



మహబూబ్ నగర్‌లో..

నవతెలంగాణ మహబూబ్ నగర్

సామాజిక విప్లవకారుడు సీఎం రేవంత్ రెడ్డి అని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్' చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్అండ్ చౌరస్తా సమీపంలో శుక్రవారం సీఎం రేవంత్రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల్ తదితరులు కేక్ కట్ చేశారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షల మేరకు సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. సీఎంగా బాధ్యతలు తీసుకున్నతర్వాత అన్ని వర్గాల వారికి ఇటు క్యాబినెట్ , అటు ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్లుగా ప్రాతినిధ్యం కల్పించడం అభినందనీయమని అన్నారు. సామాజిక తెలంగాణ లక్ష్యంగా పనిచేస్తున్న నాయకుడని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాధా అమర్, డీసీసీ మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్ నాయకులు వినోద్ కుమార్. చంద్రకుమార్ గౌడ్, ఎస్.పీ. వెంకటేష్, జహీర్ అఖ్తర్, సిరాజ్ ఖాద్రీ, లింగంనాయక్, రాములు యాదవ్, అజ్మత్‌అలీ అవెజ్ పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ప్రజా రంజక పాలన కొనసాగుతున్నదని, ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం సీఎంతోనే సాధ్యమని ఆటో డ్రైవర్స్ యూనియన్ ఐఎన్‌టియూసీ జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్ అన్నారు.జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ చౌరస్తాలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు యాదవ్ తదితరులు జన్మదిన కేక్ కట్ చేశారు. రాములు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి తీసుకురావడంలో సీఎం రేవంత్ రెడ్డి పాత్ర ఎంతో ఉందన్నారు. కాంగ్రెస్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని, పార్టీని ఉన్నత స్థానంలోకి తీసుకెళ్లినట్లు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తూ, అన్ని వర్గాల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని ఆటో కార్మికులకు మంచి రోజులు వస్తాయన్నారు.త్వరలోనే సంక్షేమ బోర్డు ఏర్పాటు కానుందన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ బాబు మియా, హాష్మి, ఖాదర్, మహేష్, కురుమయ్య అంజనేయులు రెడ్డి, బాల్‌రాజ్,ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన రాజాపూర్ మండల కాంగ్రెస్ శ్రేణుల ముఖ్య కూడలిలో బాణసంచా కాలుస్తూ కేక్ కటింగ్ చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ నాయక్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పోలేపల్లి యాదయ్య, నరహరి, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ : రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం బాలానగర్ మండల కేంద్రంలో జాతీయ రహదారి బస్టాండ్ కూడలి వద్ద ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్ నాయక్. జిల్లా ఓబీసీ సేల్ చైర్మన్ తిరుపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాదు వెంకటరెడ్డి, గుమల్ల వెంకటేశ్వర్ రెడ్డి, కేఎస్‌ఆర్ వెంకటరెడ్డి, హరి సింగ్ నాయక్ ,నందమూరి తాత్రేయ, వెంకట్ నాయక్, కురువ శీను, మూతి ఘనపూర్ నరసింహారెడ్డి, కేతిరెడ్డిపల్లి నరసింహారెడ్డి, సింగల్ విండో ఉపాధ్యక్షులు ప్రతాప్,పెంటారెడ్డి జన్మదిన వేడుకల్లో మండలంలోని మాజీ ఎంపీటీసీలు ఎంపీపీలు,సర్పంచులు, జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.



బాలానగర్‌లో..

నవాబ్ పేట : మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాలులో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని,ఉమ్మడి పాలమూరు జిల్లాను అభివృద్ధి బాటలో నడిపిస్తున్న అభివృద్ధి ప్రదాత నల్లమల్ల ముద్దుబిడ్డ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిరకాలం ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు హరలింగం, ముదిరాజ్ హజహర్ అలీ ,జలాలోద్దీన్ బాబర్ ,రాజశేఖర్ ,కోట్ల రాజేష్, శ్రీహరి ,కొల్లి నర్సింహులు ,బంక వెంకటయ్య, చిర్ప సత్యం, శివకుమార్, తిరుపతయ్య, రాజు, నీలకంఠం నర్సింహులు, శ్రీనివాస్ యాదవ్, దేవని, ఆనంద్ ,రాము, మణికంఠ, చందు తదితరులు పాల్గొన్నారు.



మహబూబ్ నగర్‌లో..



రాజాపూర్‌లో..



నవాబ్ పేటలో..

నవతెలంగాణ
వనపర్తి
శనివారం | నవంబర్ 09. 2024 | www.navatelangana.com

జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిగా బీరం సుబ్బారెడ్డి

నవ తెలంగాణ వనపర్తి



వనపర్తి జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిగా బీరం సుబ్బారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాల మేరకు జిల్లా బీసీ అభివృద్ధి అధికారిగా పని చేస్తున్న బీరం సుబ్బారెడ్డి వనపర్తి, జోగు లాంబ గద్వాల జిల్లాల గిరిజన అభివృద్ధి అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. అయితే ఇక్కడ పనిచేస్తున్న ఏ. నుషిత ఈఓ. ఎస్సీ కార్పొరేషన్ జోగులాంబ గద్వాల జిల్లాకు బదిలీ అయ్యారు.

శ్రీ చైతన్య విద్యార్థులు వరల్డ్ రికార్డు



నవ తెలంగాణ- వనపర్తి

ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డ్ ఈవెంట్ లో 20 రాష్ట్రాల నుంచి పాల్గొన్న పదివేల మంది శ్రీ చైతన్య విద్యార్థులు మూడు గంటల్లో 600 గణిత ఫార్ములాలను ఏకకాలంలో పఠించి ప్రపంచ రికార్డు సృష్టించారు. ఈ ఘనత సాధించిన విద్యార్థులందరూ మూడు నుండి పది సంవత్సరాల లోపు విద్యార్థులు కావడం విశేషం. ఈ కార్యక్రమానికి హాజరైన యు కె లోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధికారులు ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ప్రశంసా పత్రాలందజేశారు. శ్రీ చైతన్య విద్యాసంస్థకు సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య అకాడమిక్ డైరెక్టర్ సీమ మేడం గారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా శ్రీ చైతన్య స్కూల్స్ విద్యార్థులు సాధించిన సూపర్ హేట్రిక్ వరల్డ్ రికార్డ్ ఘనత విద్యారంగ చరిత్రలో అద్భుత ఘట్టమని అభివర్ణించారు.పై ఘనత సాధించిన విద్యార్థులకు వనపర్తి బ్రాంచ్ తరపు నుంచి ఏజీఎం భాస్కర్ రెడ్డి, ప్రిన్సిపల్ జవహర్‌బాబు, కోఆర్డినేటర్ గోపి ఇంచార్జి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

ఉచిత న్యాయ సహాయం, సేవలే ధ్యేయం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ ఎం ఆర్ సునీత



నవతెలంగాణ-వనపర్తి

ప్రజలకు ఉచిత న్యాయ సహాయం, సేవలు అందించడమే న్యాయ సేవాధికార సంస్థ ధ్యేయమని, కాబట్టి ఈ న్యాయ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ ఎం ఆర్ సునీత విజ్ఞప్తి చేశారు.శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో జాతీయ న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా స్థానిక కోర్టు ప్రాంగణం నుంచి బస్టాండ్ వరకు న్యాయవాదులతో కలిసి ర్యాలీ నిర్వహించి న్యాయ సేవల వినియోగంపై అవగాహన కల్పించారు. కళాకారులతో పాటల ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ న్యాయం అందరికి సమానమేనని, ధనిక, పేద, కులం,మతం అనే తేడాలు లేవని తెలిపారు. న్యాయ సేవాధికార చట్టం పేదలకు, బాలలకు, మహిళలకు, కల్పిస్తున్న ఉచితన్యాయ సహాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత న్యాయ సేవ, సలహాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. సీనియర్ సివిల్ జడ్జి, లీగల్ అథారిటీ సెల్ సెక్రటరీ రజని మాట్లాడుతూ ప్రజలకు ఉచిత న్యాయసేవలు అందించడం, సంక్షేమ చట్టాలు గురించి తెలియజేయడం, లోక్‌అదాలత్ ద్వారా ప్రజలకు సత్వర న్యాయం అందించడం నాల్సా చట్టం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఆమె తెలిపారు. చట్టం, న్యాయం దృష్టిలో ప్రతిఒక్కరూ సమానమేనన్నారు. ప్రతి ఒకరికి ఉచిత న్యాయ సేవలు, న్యాయ సలహాలు అందాలనే ఉద్దేశంతో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో లోక్‌అదాలత్‌లు నిర్వహిస్తున్నామని చెప్పారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి కవిత, జూనియర్ సివిల్ జడ్జి రవి కుమార్, 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జానకి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోహన్, న్యాయవాదులు, న్యాయ సేవల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మూడు నెలల బాబు మృతి

నవతెలంగాణ వనపర్తి రూరల్



మూడు నెలల బాబు మృతి చెందిన సంఘటన వనపర్తి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ప్రక్కనగల వంశీ చిన్న పిల్లల ఆస్పత్రిలో చోటుచేసుకున్నది స్థానికుల వివరాల ప్రకారం ఆత్మకూర్ మండలం రేచింతల గ్రామానికి చెందిన మేకల గోపాల్, పుష్ప దంపతులు.3నెలల క్రితం బాబు జన్మించారు.ఆరోగ్యం బాగలేదని, వాంతికి చేసుకుంటున్నారని ఆస్పత్రికి తీసుకు వచ్చారు. అక్కడ వైద్యుడు మేబిలైజర్ పెట్టాడని తెలిపారు.బాబును బయ టికి తీసుకెళ్లిన పది నిమిషాల తర్వాత బాబు పరిస్థితి బాగాలేదని వైద్యుని దగ్గరికి తిరిగి తీసుకు వెళ్లారు. బాబు పరిస్థితి సీరియస్ గా ఉండటంతో సీపీఆర్ చేశారని తెలిసింది.దీంతో చివరకు మూడు నెలల చిన్నారి బాబు మృతి చెందారన్నారు. అనంతరం మృతి చెందిన బాబు బంధువులు డాక్టర్ అశ్రద్ధ వల్లే చనిపోయారని చేప్పారు.పోలీసులు అక్కడ చేరుకొని పరిస్థితిని చక్కదిద్దారు.

జూపల్లి సహకారాలతో అభివృద్ధి పనులు

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్



కొల్లాపూర్ మున్సిపాలిటి పరిధిలోని 11వ వార్డులో రాత్రి సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా బోరెల్లి కరుణ మహేష్ రోడ్డుకు ఇరువైపులా వీధి దీపాలను వేయి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ వార్డులో ప్రజలకు పారిశుద్ధ్యపరంగా, నీటి సరఫరా, వీధి దీపాలు, ఇతరత్రా ఏలాంటి ఇబ్బందులు కలగ కుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు సహాయ సహకా రాలతో కొల్లాపూర్ మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి పనులు చేపట్ట బోతున్నా మన్నారు.కొల్లాపూర్ మున్సిపాలిటిని అభివృద్ధిలో అగ్రభాగాన నిలుపుకుందా మన్నారు. మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులున్నారు.

సర్వేకు రాజకీయ పార్టీలు భాగస్వామ్యం కావాలి

నవతెలంగాణ-కందనూలు

తెలంగాణలో ప్రారంభమైన సమగ్ర కుల గణన సర్వేలో అన్ని రాజకీయ పార్టీలు భాగస్వామ్యం కావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాళ్ళ నిరంజన్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన బీసీ కార్యాలయంలో బీసీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటిసారి తెలంగాణ రాష్ట్రంలో చారిత్రాత్మకంగా సమగ్ర కుల గణన జరుగుతున్న దృష్ట్యా, కాంగ్రెస్ వలె బీజేపీ, బీఆర్ఎస్‌లు కూడా స్పష్టమైన వైఖరి ప్రకటించాల్సిన అవసరముందన్నారు.కులగణనకు బేషరతుగా మద్దతు ప్రకటించి రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి కుల గణనలో ఆయా పార్టీల భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు.బీసీ కులగణనకు వ్యతిరేకమైన పార్టీలను బీసీ ద్రోహులుగా ప్రకటించి వారిని రాజకీయ సమాధి చేయడానికి బీసీలు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్, రాజు, శివ, తిరుపతయ్య మౌలానా, మధు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీయం గోదాముల పరిరక్షణ జాగ్రత్తగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవ తెలంగాణ -వనపర్తి



జిల్లాలోని ఈ.వి.యం గోదాముల పరిరక్షణ జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఈవీఎం గోదాము నెలవారీ తనిఖీలో భాగంగా శుక్రవారం అదనపు కలక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు తో కలిసి పరిశీలించారు. నిరంతర నిఘా కొరకు ఎంతమంది పోలీసుకు విధులు నిర్వహిస్తున్నారనే వివరాలు అడిగి రిజిస్టరు ను పరిశీలించారు. గోదాముకు నిరంతరం 1o3 పోలీస్ భద్రత కల్పించడం జరుగుతుందని పోలీస్ సిబ్బంది తెలియజేశారు. ప్రతి బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని ఆర్డీఓను ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర సిబ్బంది కలక్టర్ వెంట ఉన్నారు.

రూ.25 కోట్ల వ్యయంతో క్రీడా మైదానాలు

- రాష్ట్ర స్పోర్ట్స్ అధారిటీ చైర్మన్ కే. శివసేన రెడ్డి

నవ తెలంగాణ వనపర్తి

వనపర్తి జిల్లాలో దాదాపు రూ. 25 కోట్ల వ్యయంతో క్రీడా మైదానాలు, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు చేస్తున్నట్లు రాష్ట్ర స్పోర్ట్స్ అధారిటీ చైర్మన్ కే. శివసేన రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని, మర్రికుంట మెడికల్ కళాశాల వద్ద కొత్తగా హాకీ స్టేడియం ఏర్పాటుకు స్థల పరిశీలన, పెద్దగూడెం గ్రామ పరిధిలోని క్రీడా ప్రాంగణం, గ్రామ పక్కన ఉన్న మరో 3 ఎకరాల ఖాళీ స్థలాలను పరిశీలించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వద్ద అంతర్జాతీయ ప్రమాణాలతో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాన్ని పరిశీలించారు. పట్టణం మధ్యలో ఉన్న ఈ ఖాళీ స్థలంలో కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ తో పాటు అంతర్జాతీయ ప్రమాణాలతో స్విమ్మింగ్ పూల్ ఏర్పాటుకు డి.పి.ఆర్ సిద్ధం చేయాలని స్పోర్ట్స్ అధారిటీ డిప్యూటీ డైరెక్టర్ రవీందర్ ను ఆదేశించారు. అవసరం అయితే పక్కనే ఒక సమీకృత ఇండోర్ స్టేడియం నిర్మాణానికి ఏమేరకు అవకాశాలు ఉన్నాయో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.ఇండోర్ స్టేడియంలో శుక్రవారం నుండి నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లాస్థాయి చేస్ ఎంపికల పోటీలను తిలకించారు. బ్యాడ్మింటన్ వుడెన్ కోర్టు ఏర్పాటుకు అవసరమైన ప్రణాళికలు చేయాలని అధికారులను సూచించారు. అనంతరం మర్రికుంట మెడికల్ కళాశాల వద్ద అంతర్జాతీయ ప్రమాణాలతో హాకీ స్టేడియం నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. 12.5 ఎకరాల ఖాళీ స్థలం ఉండి



పక్కనే మెడికల్ కళాశాల, కలక్టరేట్ భవనం ఉండటం వల్ల ఖేలో ఇండియా పథకంలో భాగంగా ఇక్కడే అంతర్జాతీయ ప్రమాణాలతో హాకీ స్టేడియం ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను సూచించారు. హాకీ స్టేడియంలో సింతటిక్ టర్ఫ్ ఏర్పాటుకు రూ. 6 కోట్లు నిధులు విడుదల అయ్యాయని టర్ఫ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఖెలో ఇండియాకు పంపాలని సూచించారు.పెద్దగుడెం గ్రామ శివారులో 5 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించిన చైర్మన్, జిల్లా కలక్టర్ మిని స్టేడియం ఏర్పాటుకు మంచి అవకాశాలు ఉన్నాయని, స్థలం కొలతలు చేసి నివేదిక ఇవ్వాల్సిందిగా పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య ను ఆదేశించారు. ఇదే గ్రామంలో మరో చోట మరో 3 ఎకరాల ఖాళీ స్థలాన్ని పరిశీలించిన చైర్మన్ క్రీడా ప్రాంగణంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ రానున్న కాలంలో దేశంలో ఒలింపిక్ క్రీడల నిర్వహణకు వనపర్తి జిల్లాలోని క్రీడా మైదానాలు ఉపయోగ పడేవిధంగా మరియు జిల్లాలోని క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు గా తీర్చిదిద్దేందుకు క్రీడా మైదానాలు చాల ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. మర్రి కుంట వద్ద స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు మరింత స్థలాన్ని కేటాయిస్తామని తెలియజేశారు. స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ రవీందర్, టెక్నికల్ డైరెక్టర్ చంద్రా రెడ్డి, కార్యనిర్వహక ఇంజనీరు అశోక్, పంచాయతీ రాజ్ శాఖ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, పీ. ఈ.టి. సురేందర్ రెడ్డి, ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చైర్మన్ వెంట పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి


వనపర్తిలో..


వీపనగండ్లలో..



నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా పరిధిలోని వీపనగండ్ల మండల కేంద్రంలో ఈనెల 10 11 తేదీలలో నిర్వహించే సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, వనపర్తి పట్టణ కార్యదర్శి పరమేశ్వర చారి పిలుపునిచ్చారు.సీపీఐ(ఎం) వనపర్తి పట్టణ కమిటీ కార్యాలయంలో శుక్రవారం పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పుట్టా ఆంజనేయులు, పరమేశ్వర చారి పాల్గొని ప్రసంగించారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా మూడో మహాసభలు నవంబరు 10 ,11 తేదీల్లో వీపనగండ్ల లో ఘనంగా నిర్వహించబోతున్నమని తెలిపారు . ఈ బహిరంగ సభకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ, టి. సాగర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.కార్మికులు, రైతులు, కూలీలు, వృత్తిదారులు పేదలు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

వీపనగండ్ల : సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేకల ఆంజనేయులు మేకల ఆంజనేయులు అన్నారు ఉమ్మడి మండల పరిధిలోని దగడపల్లి గ్రామంలో శుక్రవారం సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా మేకల ఆంజనేయులు మాట్లాడుతూ శ్రీశైలం నీటి ముంపు భూములను పేద కుటుంబానికి మూడు ఎకరాల భూమిని ఎక్సెల్ పట్టా ద్వారా భూ పంపిణీ చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆదాయంలో ఉన్న పేద కుటుంబానికి ఇంటి పై కప్పులు ఆర్‌సి వేసుకోవడానికి ఐదు లక్షల రూపాయలు చెల్లించాలన్నారు. వెల్టూరు గుందిమల్ల బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తిచేసి ఆంధ్ర తెలంగాణ రాకపోకలకు పునరుద్ధించాలన్నారు. సింగోటం గోపాల్దిన్నె రిజర్వాయర్ లింకు కాలువను పూర్తి చేసి చిన్నంబాయి మండల చివరి ఆయకట్టు గ్రామాలకు సాగునీరు అందించాలన్నారు. చిన్నంబావి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రి, న్యాయస్థానం ఏర్పాటుచేసి, ప్రభుత్వ కార్యాలయం భవనాలను నిర్మాణం చేపట్టాలన్నారు. పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి వాలన్నారు. వరి తో పాటు అన్ని రకాల పంటలకు ఐకెపి ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో సీపీఐ(ఎం)మండల నాయకులు కుమార్, జి వెంకటస్వామి, కే వెంకట్ స్వామి, పుల్లయ్య పాల్గొన్నారు .





సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ- వీపనగండ్ల.

మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో సీపీఐ(ఎం) జిల్లా మహా సభల విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం సీపీఐ(ఎం) కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కన్వీనర్ బాల గౌడ్ మాట్లాడుతూ 10వ తేదీన బహిరంగ సభకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, సాగర్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని పేర్కొన్నారు. ప్రజలు, కార్యకర్తలు, ప్రజా సంఘాల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనిబహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ ంలో గ్రామ నాయకులు వెంకటస్వామి, కృష్ణయ్య, స్వామి నరసింహ, రాముడు పాల్గొన్నారు

మహాసభల ప్రాంగణాన్ని సీపీఐ(ఎం) బృందం పరిశీలన

వీపనగండ్ల : మండల కేంద్రంలో 10, 11 తేదీల్లో నిర్వహించే సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభల సందర్భంగా ప్రతినిధుల ప్రాంగణాన్ని శుక్రవారం సీపీఐ (ఎం) బృందం జెసీబీతో చదును చేసి సిద్ధం చేస్తున్నారు. అదేవిధంగా మహాసభలు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్ రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మురళి, మండల నాయకులు మాజీ సర్పంచ్ ఆర్ మౌలాలి, ఆశన్న ఈశ్వర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆది, నాయకులు నరసింహ, నవీన్ ,రామకృష్ణ , బత్తుల రాముడు వెంకటేశ్వర గౌడ్, రామన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు











నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 55వ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. డైనమిక్ లీడర్ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశానుసారం పాలమూరు ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్త కాపు శివసేన రెడ్డి పాల్గొని ప్రసంగించారు. వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయచందర్ పిసిసి డెలిగేట్ శంకర్ ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మున్సిపల్ కౌన్సిలర్ డి వెంకటేశ్వర్లు ఎండి రహీం, వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు అందరూ కలిసి కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కేకు తినిపించారు. అనంతరం వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్డు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ విభూతి నారాయణ నక్క రాములు బ్రహ్మం చారి చీర్ల సత్యం సాగర్ లక్ష్మీ రవి యాదవ్ సుమిత్ర యాదగిరి జయసుధ మధు గౌడ్ జంపన్న సత్యమ్మ శరవంద చంద్రకళ ఎల్ఐసి కృష్ణ భువనేశ్వరి శ్యామ్ వినోద్ పాషా నాయక్ టీపీసీసీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ కో ఆప్షన్ నెంబర్స్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళ వికలాంగుల మత్స్యకార సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ సేవాదళ్ ఐఎన్‌టీయూసి కాంగ్రెస్ పార్టీ అనుబంధాల సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ అన్ని వార్డుల అధ్యక్షులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పెబ్బేరు : పట్టణ కాంగ్రెస్ట్ అధ్యక్షులు కారు పాకుల వెంకట్ రాములు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రజానాయకుడు, పాలమూరు ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను పెబ్బేరులో ఘనంగా జరుపుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు కేక్ కట్ చేసి బ్రెడ్ పండ్లు ఆస్పత్రిలోని రోగులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా అభిప్రాయం మేరకే రాష్ట్రంలో ప్రజాపాలన నడుస్తుందని, రాష్ట్రానికి మరెన్నో సేవలు చేయాలని ఆకాంక్షించడం జరిగింది. కార్యక్రమంలో డాక్టర్స్ హరినాథ్ రెడ్డి, డాక్టర్ వినీల నాయకులు సహదేవుడు, మన్యం, కృపాకర్ రెడ్డి, నరేందర్, రణధీర్ రెడ్డి, రాజశేఖర్ గౌడ్, విజయ్ గౌడ్, విజయవర్ధన్ గౌడ్, చంద్రశేఖర్, ఎల్లస్వామి నాయుడు, కృష్ణయ్య రాజు నాయక్, ఆనంద్ సాగర్, దేవన్న గౌడ్, పి అనిల్ నరేష్, వెంకటరెడ్డి రాజు, గంధం అంజి,టి శివ, బోటు శ్రీను, తిరుపతయ్య, సాయిరెడ్డి, నవీన్ కుమార్‌గౌడ్, ఆశావర్కర్లు, నాయకులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక అధికారి కల్వరాల నరసింహ సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వం కాంగ్రెస్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు,నాగయ్య, యాదగిరి కృష్ణయ్య, ఈశ్వరయ్య, ఈశ్వరయ్య, వెంకటేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు దయాకర్, అరవింద్, భాస్కర్ గౌడ్, ఆంజనేయులు ,కురుమూర్తి, రవి , వినోద్ గౌడ్, నితీష్ ,కురుమూర్తి, మనోహర్, రమాకాంత్, ప్రవీణ్ ,కిషోర్, వెంకటేష్ చారి పాల్గొన్నారు

పెబ్బేరు : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్ రెడ్డి 56వ పుట్టినరోజు వేడుకలు, పెబ్బేరు మండల కేంద్రం స్థానిక సుభాష్ చౌరస్తా లో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి, బాణ సంచాను కాల్చి ఘనంగా నిర్వహించారు.అనంతరం నేతలు మాట్లాడుతూ పాలమూరు ముద్దు బిడ్డ రేవంత్ రెడ్డి .సీఎంగా బాధ్యతలు చేపట్టి ప్రజా పాలలను అందిస్తున్న మహెూన్నత వ్యక్తి రేవంత్ రెడ్డి అని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన సాగుతుందని అందుకు ప్రజలందరూ కూడా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్

నవతెలంగాణ-కొల్లాపూర్

మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి. ఈశ్వర్ డిమాండ్ చేశారు. శుక్రవారం కొల్లాపూర్ పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణంలో జె.వెంకటరమణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. దశాబ్దాల నుంచి మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ పేరుతో కార్మికులు విధులను నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా ఉండి పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దశరథం, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బి.శేఖర్, కృష్ణ ప్రసాద్, చిరంజీవి, కురుమయ్య, లక్ష్మీ చంద్రకళ, రాఘవేంద్ర, ఎం.రాముడు, ఎండి.జాఫర్, బి.శేఖర్, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు టెట్ ఫీజు మినహాయించాలి

నవతెలంగాణ-కందనూలు

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) పరీక్ష దరఖాస్తుల్లో వికలాంగులకు ఫీజు మినహాయించాలని వికలాంగుల సంఘం జిల్లా సలహాదారు, రాష్ట్ర కమిటీ మెంబర్ కోట్ల గౌతమ్ శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. వికలాంగుల్లో అత్యధికమంది తీవ్రమైన పేదరికంతో బాధపడుతున్నారు. వికలాంగుల శారీరక, మానసిక, ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని టెట్ ఫీజును రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసి ఉచితంగా పరీక్షకు అవకాశం ఇవ్వాలని కోరారు.

సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డుతో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-కందనూలు

భారతదేశంలో ప్రముఖ విద్యాసంస్థలుగా పేరు ప్రఖ్యాతి పొందిన శ్రీ చైతన్య విద్యాసంస్థలు మరో మైళ్ళు రాయిని అధిగమించాయి. ఈనెల 6న ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డ్' ఈవెంట్‌లో 20 రాష్ట్రాల నుండి పదివేల మంది శ్రీ చైతన్య విద్యార్థులు పాల్గొని మూడు గంటల్లో 600 మ్యాథ్స్ ఫార్ములాలు ఏకకాలంలో పఠించి ప్రపంచ రికార్డు సృష్టించారు. ఈ ఘనత సాధించిన విద్యార్థులు 3 నుంచి 10ఏళ్లలోపు చిన్నారులే కావటం విశేషం. ఈ ఈవెంట్‌కి యూకేలోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధికారులు ప్రత్యక్ష సాక్షిగా నిలిచి ప్రతిభ కనబరిచిన చిన్నారులను అభినందించి, ప్రశంసా పత్రాలు అందజేశారు. శ్రీ చైతన్య విద్యా సంస్థకు సూపర్ హ్యాట్రిక్ వరల్డ్ రికార్డు పథకాన్ని ప్రధానం చేశారు. కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ సీమ బొప్పన, నాగేంద్ర, శ్రీవిద్య, మహబూబ్‌నగర్ జోన్ ఏజీఎం భాస్కర్ రెడ్డి, మహబూబ్‌నగర్ జోన్ ప్రిన్సిపాల్స్, కో-ఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

పోస్టల్ ప్రమాద బీమాను వినియోగించుకోవాలి

నవతెలంగాణ-అచ్చంపేట

పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ప్రమాద బీమా పాలసీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ మేనేజర్ ఎస్ఎస్‌వీ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ ఆవరణంలో పోస్టల్ ప్రమాద పాలసీలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రూ.555తో రూ.10లక్షలు, రూ.755తో రూ.15లక్షలు ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబానికి బీమా సౌకర్యం ఉందన్నారు. 18 నుండి 65ఏళ్ల వయస్సు గలవారు అర్హులన్నారు. ప్రమాదంలో శాశ్వత అంగవైకల్యం జరుగుతే రూ.10లక్షలు, విద్యార్థులకు విద్యా ప్రయోజనం కింద లక్ష, ప్రమాదంలో గాయపడినప్పుడు వైద్యం కోసం లక్ష రూపాయలు, మ్యారేజ్ ప్రయోజనం రూ.50వేలు, పాలసీలో ప్రయోజనం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు సమీపంలోని పోస్ట్ ఆఫీస్ బ్రాంచ్ మేనేజర్లు సంప్రదించాలని సూచించారు.

రాష్ట్ర అధ్యక్షునికి మాతృవియోగం

నవతెలంగాణ-తెలకపల్లి

మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎస్‌టీయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం.పర్వత రెడ్డి తల్లి ఎం.కౌసల్య గురువారం రాత్రి మృతి చెందారు. శుక్రవారం ఆమె మృతదేహానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం.బాల నరసింహ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. ఆయన వెంట సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈర్ల చంద్రమౌళి, జిల్లా కౌన్సిల్ మెంబర్ సూర్య శంకర్ గౌడ్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్ పాల్గొన్నారు.

ఏండ్ల నుంచి ఉన్న దారిని కబ్జా చేయడం తగదు

నవతెలంగాణ-వంగూరు

మండలంలోని నిజాంబాద్ గ్రామంలో రైతుల పొలాలకు వెళ్లే దారి వందల సంవత్సరాల నుంచి ఉందని దానిని ప్రస్తుతం ఓ రైతు కబ్జాకు గురిచేసి ఎంతో మంది రైతులను అటు దారి వెళ్లకుండా నాన్న ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని అటు దారి వెళ్లే రైతులందరూ కలిసి శుక్రవారం మండల కేంద్రంలో తహసిల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతులు తిరుపతయ్య, వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వందల సంవత్సరాల నుండి ఉన్న డొంక బాటను ప్రస్తుతం కబ్జాకు గురి చేయడంతో మిగతా రైతులు ఎక్కడినుండి వెళ్లాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తహసిల్దార్ దీనిపై దృష్టి పెట్టి రైతులకు న్యాయం చేయాలని కోరుకున్నారు.

పూడ్చిన శవాన్ని వెలికి తీసి పంచనామా

తెలకపల్లి : మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పూడ్చిన శవాన్ని వెలికి తీసి పంచనామా నిర్వహించిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై బి.నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బొప్పల్లి గ్రామానికి చెందిన సామ నవీన్ అనే వ్యక్తి అక్టోబర్ 17న మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో తన ఇంట్లో గల సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకొని చనిపోవడంతో మృతుని శవాన్ని మరుసటి రోజు వారి కుటుంబ సభ్యులు బొప్పలి శివారులో గల స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. మృతుని మరణంలో అనుమానం ఉన్నదని మృతుని తండ్రి మున్నయ్య ఇటీవల చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శుక్రవారం తహసిల్దార్ శ్యాకీర్ అలీ, నాగర్‌కర్నూల్ జనరల్ ఆస్పత్రి టీమ్ ఆఫ్ డాక్టర్లు హనుమంతరావు, దశరథం సమక్షంలో పూడ్చిన శవాన్ని వెలికి తీసి పంచనామా నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు.

కుటుంబ సర్వేను పరిశీలించిన డీఈఓ

తిమ్మాజీపేట : మండల కేంద్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)ను తిమ్మాజీపేట మండల ప్రత్యేక అధికారి, డీఈఓ గోవిందరాజులు సందర్శించి పరిశీలించారు. తిమ్మాజీపేట గ్రామంలో కొనసాగుతున్న సర్వేను ఆయన పరిశీలించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఎంతమంది ఉపాధ్యాయులు సర్వే విధులు నిర్వహిస్తున్నారని ప్రధానోపాధ్యాయుని అడిగి తెలుసుకున్నారు.

అక్రమంగా ఇసుక ట్రాక్టర్ పట్టివేత

తెలకపల్లి : అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై బి.నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని రాకొండ వెళ్ళు దారిలో గల ఇండియన్ గ్యాస్ గోదాం దగ్గర ఒక ఇసుక ట్రాక్టర్ అక్రమంగా ఎలాంటి ప్రభుత్వాలు అనుమతులు ఇసుక తరలిస్తుండగా పట్టుకొని ట్రాక్టర్ డ్రైవర్ చెన్న గణేష్, ట్రాక్టర్ ఓనర్ కౌకుంట్ల రాజేందర్ గౌడ్ ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు



నవతెలంగాణ-అచ్చంపేట

సీపీఐ(ఎం) నాగర్‌కర్నూల్ జిల్లా మూడవ మహాసభలు ఈ నెల 23, 24 తేదీలలో జరగనున్నాయని, మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు పిలుపునిచ్చారు. శుక్రవారం సీపీఐ(ఎం) అచ్చంపేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని సింగారం గ్రామంలో ఇంటింటా ప్రచారం చేస్తూ విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అచ్చంపేట పట్టణంలో పార్టీ మూడో మహాసభలను నిర్వస్తున్నామన్నారు. మూడేళ్లకు ఒకసారి జరిగే పార్టీ మహాసభలలో మూడేళ్ల నుంచి చేసిన కార్యక్రమాలను సమీక్షించి భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావడానికి మహాసభలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి కే.బక్కయ్య, చిన్న అంజన్నయ్య, సాట బుచ్చయ్య, చెల్లయ్య, సుందరయ్య, మాజీ సర్పంచ్ బాల్ లింగయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్.దేశ్యా నాయక్, అచ్చంపేట ఏరియా కమిటీ కార్యదర్శి ఎస్.మల్లేష్, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పి.గోపాల్, ఉప్పునుంతల మండల కార్యదర్శి చింతల నాగరాజు, పార్టీ కార్యకర్తలున్నారు.

ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించాలి

- కలెక్టర్ బాదావత్ సంతోష్



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

ప్రజలు సర్వే సిబ్బందికి సకరించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలో జరుగుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా హౌస్ లిస్టింగ్ సర్వే ప్రక్రియను కల్వకుర్తి పట్టణంలోని 8వ వార్డులో స్థానిక అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జంగయ్య ఇంటికి స్టిక్కర్ అంటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి స్టిక్కర్ వేయడం జరుగుతుందనీ, హౌస్ లిస్టింగ్ సర్వే అనంతరం చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.సర్వేలో ఏ ఒక్క కుటుంబాన్ని కూడా విడిచిపెట్టొద్దని, అన్ని కుటుంబాల సమగ్ర వివరాలు సేకరణ చేయాలన్నారు. ప్రజలు ఎలాంటి అపో హలకు పోవద్దని వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. సర్వే నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఒక్క ఇంటిని కూడా వదలకుండా సర్వే నిర్వహణకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు నియోజకవర్గ ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. పకడ్బందీగా ఇంటింటి సర్వే నిర్వహించాలని ఇందుకు సంబంధించి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులను, జిల్లా నోడల్ అధికారులను నియమించినట్లు తెలిపారు. ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే తీరు ను పరిశీలిస్తారని ఎలాంటి సమస్య ఉత్పన్నమైన జిల్లా అధి కారులు దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ చంద్రయ్య, ఎన్యూమరేటర్లు నాగరాజు, సునీత, సంబంధితశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ బాలాజీ కాటన్ మిల్లు తనిఖీ చేసిన కలెక్టర్

మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని శ్రీ బాలాజీ కాటన్ మిల్లును కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా సందర్శించి పత్తికి సంబంధించిన యంత్రాలను పరిశీలించి, జిన్నింగ్ మిల్లు యజమానినీ పత్తి కొనుగోళ్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం పత్తి రైతులకు మద్దతు ధర అందించడం కోసం జిన్నింగు మిల్లులలో ఏర్పాటుచేసిన సీసీఐ కొనుగోలు కేంద్రాలకు నిర్ణీత తేమశాతం ఉన్నపత్తిని తీసుకువచ్చి రైతులు మద్దతు ధర పొందాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిన్నింగు మిల్లును కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేస్తూ 8 వరకు తేమశాతం ఉన్న పత్తికి రూ.7521, 9 తేమశాతం ఉన్న పత్తికి రూ.7445 క్వింటాల్‌కు చెల్లించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రైతుల పత్తినీ ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, జనవరి ఫిబ్రవరి వరకు కూడా కొనుగోలు కేంద్రం ఉంటుందన్నారు. రైతులు దళారీల బారినపడి మోసపోవద్దని సూచించారు. రైతులు నేరుగా సీసీఐ కొనుగోలు కేంద్రాలకు తమ పంటను తీసుకెళ్లి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఏవైనా సమస్యలు ఉంటే రైతులు స్థానిక మార్కెటింగ్ శాఖ అధికారులు లేదా తమ దృష్టికి తీసుకువస్తే సమస్యలు పరిష్కరిస్తామన్నారు. రైతులు తమకు ఎదురవుతున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. రైతులు మిల్లు దగ్గరికి తెచ్చిన పత్తిని తేమ శాతం పరిశీలించి యంత్రంతో తేమశాతం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీసీఐ కమర్షియల్ ఆఫీసర్ రమేష్, కల్వకుర్తి తహసిల్దార్ ఇబ్రహీం, మార్కెటింగ్ ఆఫీసర్ స్వరణ్ సింగ్, మిల్లు యజమాని మర్రి ప్రీతం రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



కందనూలులో..

నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు కోడిదల రాము ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో పెద్దాపూరు మాజీ సర్పంచ్ పర్వతాలు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమోని మస్తాన్, జిల్లా కార్యదర్శి నాని గౌడ్, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ పీజే.ప్రవీణ్, కంటెస్టెడ్ యూత్ కాంగ్రెస్ నాగర్‌కర్నూల్ మండల ప్రెసిడెంట్ నరసాయిపల్లి రాము, పిట్టల రవి, మల్లేష్, గ్రామ అధ్యక్షుడు లేట్ల బాల స్వామి, బి.లింగం తదితరులు పాల్గొన్నారు.

వంగూరు : మండలంలోని 27 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ అభిమానులు సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పండిత్ రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంచుతూ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, యాదగిరి రావు, జనార్ధన్, ఆలయ చైర్మన్ శేఖర్, నరేందర్ గౌడ్, గాఫూర్, చంద్రయ్య, రమేష్, అజయ్, జంగయ్య, దశరథం ఉన్నారు.

తెలకపల్లి : మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో శుక్రవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ మండల నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి, యువజన మండల అధ్యక్షులు వారణాసి శ్రీనివాసులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఊరుకొండ : మండల కేంద్రంతో పాటు ఊరుకొండపేట, జకినాలపల్లి, ఇప్పపహాడ్, రామ్‌రెడ్డి పల్లి, తిమ్మన్నపల్లి తదితర గ్రామాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు, పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తుమ్మగొని వెంకటయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి, అసెంబ్లీ కార్యదర్శి బంగారయ్య, ఊరుకొండ పేట గ్రామ అధ్యక్షుడు తిరుమని రవీందర్ గౌడ్, విజేందర్, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠకు హాజరైన కలెక్టర్



నవతెలంగాణ- వంగూరు

ఆంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, సీఎం సతీమణి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వగ్రామమైన అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో నిర్మించిన ఆంజనేయ స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠకు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారికి వేద పండితులు స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తన సొంత నిధులు రూ.3 కోట్లతో పునర్నిర్మాణం చేపట్టి శుక్రవారం ఆలయ గర్భగుడిలో స్వామివారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి సోదరుడు కృష్ణారెడ్డి, జగాల్ రెడ్డి దంపతులు, ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు, వ్యవసాయ కమిషన్ మెంబర్ కెవిఎన్ రెడ్డి, అల్వాల్ రెడ్డి, రంగారావు, వేమారెడ్డి కృష్ణారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, పర్వతాలు, లాల్ యాదవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

'చివరి గింజ వరకు వరి ధాన్యాన్ని కొంటాం'



నవతెలంగాణ-వంగూరు

రైతులు పండించిన వరి ధాన్యాన్ని చివరి వరకు మద్దతు ధరతో కొంటామని వ్యవసాయ కమిషన్ మెంబర్ కేవీఎస్.రెడ్డిఅన్నారు.మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో శుక్రవారం వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యాన్ని పండించే రైతులు దళారుల చేతిలో మోసపోకూడదని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఏ గ్రేడ్ రూ.2320 మద్దతు ధర కట్టించి రూ.500 బోనస్ అందిస్తూ నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. కావున పండించిన రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలోని విక్రయించుటకు ముందుకు రావాలని సూచించారు. మండలంలోని పెద్ద గ్రామ పంచాయితీలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రతి గింజలు చివరి వరకు కొనుగోలు చేస్తామన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సురేంద్రరెడ్డి, పండిత్ రావు, పాండు రంగారెడ్డి, మాజీ ఎంపీటీసీలు రమేష్ వేమారెడ్డి, బొజ్జ కృష్ణారెడ్డి, మండల మహిళా సమా ఖ్య అధ్యక్షు రాలు నర్మదా, జనార్దన్, గ్రామ అర్చన, సరిత, తహసీల్దార్ మురళీమోహన్, ఏపీఎం చంద్రయ్య, సీసీలు, వివోఏలు, రైతులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట : మండల మహిళా సమాఖ్య (ఐకెపి) ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఏపీఎం శ్రీహరి ప్రారంభించారు. మండలంలో గొరిట మరికల్, తిమ్మాజిపేట, కోడుపర్తి గ్రామాలలో ఏపీఎం సీసీలతో కలసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో సీసీలు వెంకటేశ్వరమ్మ నాగరాజు, తిరుపతమ్మ, గ్రామ సంఘం అధ్యక్షులు సరస్వతి, కళావతి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, దామోదర్‌రెడ్డి, రాజు, లక్ష్మయ్య రైతులున్నారు.

మానవ విలువతో కూడిన విద్యను అందించాలి

- తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

నవతెలంగాణ-కందనూలు

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మానవ విలువతో కూడిన విద్యను అందించడానికి ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకిష్టా రెడ్డి అన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తోడ్పాటు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ మండలంలోని కుమ్మెర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు తిప్ప రామ్మూర్తి ఉద్యోగ విరమణకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులుతో కలిసి ఉద్యోగ విరమణ పొందుతున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు తిప్ప రామ్మూర్తిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు.. కానీ కొనటం మరిచారు

నవతెలంగాణ-వంగూరు

వడ్ల కొనుగోలు కేంద్రాలు అక్టోబర్ 17న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో వంగూరు మండలంలోని రంగాపూర్ గ్రామంలో సింగిల్ విండో చైర్మన్ కుడుముల సురేందర్ రెడ్డి అధ్యక్షతన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అందరికీ సంతోషమే కానీ నేటికీ కూడా మండలంలో ఎక్కడ వడ్లు కొనుగోలు చేసిన దాఖలాలు లేవని కల్వకుర్తి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంద రాజేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చడంలో విఫలం అయిందని స్పష్టంగా తెలుస్తుందన్నారు. ఇప్పటివరకు ఎప్పుడో వేయవలసిన రైతు భరోసా వెయ్యకపోవడంతో రైతులపై రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందన్నారు. రుణమాఫీ కూడా సగం మందికి మాత్రమే అయిందన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు ఎక్కడ కూడా ఇబ్బంది కలగలేదని ఆయన గుర్తు చేశారు.

నిబంధనలకు విరుద్ధంగా జాతీయ రహదారికి భూసేకరణ



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్‌లో 'ఎన్‌హెచ్ 167కె' జాతీయ రహదారికి భూ సకరణ నిబంధనలకు విరుద్ధంగా ఉందని భూ బాధితులు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొల్లాపూర్‌లో 'ఎన్‌హెచ్ 167కె' జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా బొంగరాల మిట్ట చౌరస్తా సెయింట్ మేరీ హై స్కూల్ వద్ద చౌటబట్ల, మచినేనిపల్లి శివారులోని భూములను ఎన్‌హెచ్ 167కె జాతీయ రహదారి కొరకు 25-05-2023 కేంద్ర ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. అయితే 'ఎన్‌హెచ్ఏఐ' నిబంధనల ప్రకారం నోటిఫికేషన్ విడుదలైన తర్వాత రైతుల నుంచి, ప్లాట్ల యజమానుల నుంచి అభ్యంతరాలను 21 రోజులలో సేకరించాల్సి ఉంది. కానీ రైతులకు, ప్లాట్ల యజమానులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అధికారులు హద్దులను నిర్ణయిం చేటప్పుడు ఆర్టికల్ 14 ప్రకారం సమానత్వ సూత్రాన్ని పాటించకుండా క్రిస్టియన్ స్కూల్ అయినా 'సెయింట్ మేరీ స్కూల్' ప్రహరీ గోడను కూలుస్తూ, ఎక్సైజ్ ఆఫీస్‌కు దగ్గరలో గల దర్గాను కాపాడాలని ఉద్దేశ్యంతో రోడ్డుకు ఇరువైపులా రహదారిని సమానంగా విస్తరించకుండా కేవలం ఒక వైపు మాత్రమే హద్దులు నాటారన్నారు. దీని వలన ఒక వైపు వారు పూర్తి గా నష్ట పోవడంతో పాటు సుమారుగా 650 చెట్లు నాశనమయ్యి పర్యావరణాన్ని నాశనం చేస్తున్నదన్నారు. అదేవిధంగా డిసెంబర్ 2018లో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన జాతీయ రహదారుల కొరకు భూ సేకరణ యాక్టు 1956 నిబంధనల ప్రకారం చెట్లు ఉన్నప్పుడు అలైన్మెంట్ ఏ విధంగా చెయ్యాలని 10-05-2018న విడుదల చేసిన నిబంధనలను తుంగలో తొక్కారనీ భూ బాధితులు ఆరోపించారు. గెజిట్ నోటిఫికేషన్‌లో వ్యవసయేతర భూమిగా '225, 226 సర్వే నెంబర్'లను పేరుకొన్నప్పటికీ, 225కే నాలా ఉన్నప్పటికీ ఇప్పుడు వ్యవసాయేతర భూమిగా పరిగణలోకి తీసుకోకుండా, ఎకరాకు రూ.5కోట్ల మార్కెట్ ధరకు కేవలం రూ.1,87,500లు ప్రభుత్వ ధరను నిర్ణయించడం, ప్లాట్‌లకు గజం రూ.30వేలు ఉన్న మార్కెట్ రేటుకు బదులుగా రూ.900లుగా నిర్ణయించటం రైతులను, ప్లాట్‌ల యజమానులను మోసం చేయడం అవుతుందన్నారు. కొల్లాపూర్ పట్టణంలో వరిదేల శివారులో మారుమూలన నిర్మానుశ ప్రదేశంలో ఉన్న భూములకు ఎకరాకు "ఒక కోటి ఇరవై ఎనిమిది లక్షల" రూపాయలుగా చెల్లించి, హైదరాబాద్ రూట్‌లో 100 ఫీట్ల ప్రధాన రహదారికి చౌరస్తాలో ఉన్న భూములకు రూ.1,87,500 ధరను నిర్ణయించడం హాస్యస్పదమన్నారు. ఇదే '225 ఈ' సర్వే నంబర్ భూమిలో 10 ప్లాట్లకు పైగా రిజిస్ట్రేషన్ అయ్యి మున్సిపాలిటీ నుంచి 'అసెస్మెంట్ నెంబర్లు' కూడా గజిట్ నోటిఫికేషన్ కీ ముందే వచ్చాయి. అయితే 03-09-2012న అదే శివారులో ఇదే భూమిని ఆనుకొని ఉన్న భూమి ఎకర రిజిస్ట్రేషన్ ధర ప్రకారం రూ.4,87,360లకు కొల్లాపూర్ రిజిస్ట్రే షన్ కార్యాలయంలో '3385/2012 డాక్యుమెంట్' ద్వారా కొను గోలు చేయబడి ఉంది. తెలంగాణ హైకోర్టు 2-7-2024ప్లాట్ల, భూ యజమానులు 18-06-2024న 'ఆర్‌డీఓ' 'ఎల్‌ఏఓ' కొల్లాపూర్‌కు ఇచ్చిన రిప్రజెంటేషన్‌ను పరిగణలోకి తీసుకొని నాలుగు వారాలలో పాస్ ఆర్డర్ ఇవ్వాలని ఆదేశించినప్పటికీ ఉత్తర్వులను దిక్కరించటం వెనక ఉన్న మతలబు ఏమిటనేది రైతులకు, ప్లాట్‌ల యజమా నులకు అర్థంకాక మదన పడుతున్నారని వారు అన్నారు. ఇదే విషయంపై ఆర్‌డీఓపై కోర్టు దిక్కరణ కేసు 2354/2024 ద్వారా హై కోర్టులో 05-11-2024న రిజిస్ట్రేషన్ అయ్యింది. అయితే ప్రజా ప్రయోజనం దృష్ట్యా ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులు నిబంధనల ప్రకారం, సమన్యాయసూత్రంతో చట్టాలకు, నియమాలకు లోబడి ఉండాలని, భూములు కోల్పోయే వారికీ కనీస న్యాయం, ఉపశమనం ఉండాలన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్, స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు 'ఎన్‌హెచ్ఏఐ' కేంద్ర అధికారులు, భూసేకరణ అధికారి అయిన కొల్లాపూర్ ఆర్‌డీఓ, 'ఎన్‌హెచ్ఏఐ' రాష్ట్ర అధికారులు క్షేత్ర పర్యటన చేసి భాధితు లకు న్యాయం చేయవలసిందిగా, కోర్టు ఆర్డర్‌ను పాటించే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా బాధితులు రామరాజు యాదవ్, తిరుపతయ్య, రామకృష్ణ బాలయ్య, రేణుక, చంద్రు ఈదన్న, నరసింహ, ఏల్లమ్మ, హరిత ప్రభుత్వాన్ని కోరారు.

యువరైతు దారుణ హత్య..

- వ్యవసాయ పొలంలో నిద్రిస్తున్న రైతుపై అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగుల దాడి..




నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని ఎంజి కాలనీ తండాకు చెందిన ఇస్లావత్ రాజు(28) అనే యువరైతు గురువారం అర్ధరాత్రి దారుణ హత్యకు గురయ్యాడు. పోలీసుల వివరాల ప్రకారం.. రాజు తన భార్య హిమబిందుతో కలిసి గురువారం రాత్రి తమ వ్యవసాయ పొలంలో సాగుచేసిన వేరుశనగ పంటకు నీరు పెట్టడంతో పాటు అడవి పందుల బారి నుంచి పంటను కాపాడుకునేందుకు కాపుగా అక్కడే నిద్రించారు. అర్ధరాత్రి సమయంలో వేరుశనగ పంటకు స్ప్రింకర్స్ ద్వారా నీటిని అందిస్తున్న పైపులను మరో చోటుకు మార్చేందుకు వారి వ్యవసాయ పొలంలో మరోచోట ఉన్న బోరు మోటారును ఆఫ్ చేసేందుకు వెళ్లి రాజు తిరిగి రాలేదు. ఎంతసేపటికి రాజు తిరిగి భార్య హిమబిందు వద్దకు రాకపోవడంతో రాజు మూడవ అన్నకు సమాచారం అందించి అందరూ కలిసి వ్యవసాయ పొలంలో వెతక సాగారు. రక్తపు మడుగులో అప్పటికే చనిపోయిన రాజును చూసి లబోదిమంటూ ఏడుస్తూ పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. సంఘటన స్థలానికి సీఐ విష్ణువర్ధన్ రెడ్డితో పాటు ఎస్సై కురుమూర్తి పోలీస్ సిబ్బంది అక్కడకు చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మొహంపై తలపై బలంగా కొట్టడంతో రాజు మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. రాజు హత్యపై డాగ్స్ స్క్వాడ్ పిలిపించి హత్య జరిగిన తీరును డాగ్ స్క్వాడ్ ద్వారా ఆధారాలను సేకరించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. రాజుకు భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. రాజు మృతిపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ తండావాసులు రకరకాలుగా చర్చించుకుంటున్నారు. రాజు మృతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

కల్వకుర్తి ఎత్తిపోతల స్వాప్నికుడు కేవీఎన్.రెడ్డి

- జలసాదన సమితి పేరుతో అనేక ఉద్యమాలు
- ఎమ్మెల్యేగా పోటీ చేయాలని ఉన్నా అధిష్టానం ఆదేశాలను శిరసావహించా
- కేవీఎన్ రెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల సాదుకుడు, మాజీ జడ్పీటీసీ



నేడు నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్, వనపర్తి మహబూబ్‌నగర్ జిల్లాలకు సాగునీరు అందుతుంటే అది ఆయన చేసిన నాటి పోరాట ఫలితమే. జలసాదన పేరుతో మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి, నాయకురాలు అలివేలమ్మ అనేక సార్లు అందోళన చేశారు. శ్రీశైలం నుండి మనం ఎత్తిపోతల ద్వారా నీటిని ఎలా వాడుకోవచ్చో ఒక బుక్‌లెట్ వేసి జిల్లాలో పంచారు. నాడు నాయకులు హేలనగా చూసినా.. తర్వాత కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేయక తప్పలేదు. కేవీయన్.రెడ్డి అందరిని కూడ గట్టి ఉద్యమాలు చేసిన ఫలితంగానే నేడు ఉమ్మడి జిల్లాకు సాగు తాగునీరు అందుతుంది. నాటి నుండి నేటి వరకు ఆయన కాంగ్రెస్‌లో ఉండి చేసిన ప్రజా సేవలపై నవతెలంగాణ ఆయనతో పలకరించగా అనేక విషయాలు తెలియజేశారు. ఈసందర్భంగా ప్రత్యేక కథనం.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నవ : మీ విద్యభ్యాసం ఎక్కడెక్కడ కొనసాగింది?

కేవీయన్ : నేను ఒకటి నుండి రెండోతరగతి వరకు కల్వకుర్తి లో మూడు నుండి ఐదు వరకు వంగూరు మండలం కొండారెడ్డిపల్లి లో ఆరు నుండి 10 వరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మలక్‌పేటలో చదివా ను. ఇంటర్ మలక్‌పేటలోనే పూర్తి చేశాను. బీఏ ఏవి కాలేజీ హైదరాబాద్‌లో చదివాను. ఆ తర్వాత ఎల్ఎల్‌బీ చదివి రాజకీయాలు, ఉద్యమ నేపథ్యంలో మధ్యలోనే వదలిపెట్టాను.

నవ : రాజకీయ ప్రవేశం ఎలా జరిగింది?

కేవీయన్ : 1986లోనే నేను ఉమ్మడి జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షునిగా ఎన్నికయ్యి 1991 వరకు కొనసాగాను. 1991 నుంచి 97 వరకు రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా పనిచేశాను. 1997 నుండి 99 వరకు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా పీసీసీ సభ్యునిగా పనిచేశాను. ఈ క్రమంలో పార్టీ బలోపేతానికి కృషి చేశాను. అదే సమయంలో నేను టికెట్ ఆశించాను. అయితే వివిధ ఈక్వేషన్‌ల వల్ల వైఎస్.రాజశేఖర్‌రెడ్డి నాకు టికెట్ ఇవ్వలేదు. అందుకే జైపాల్ యాదవ్‌కు సంపూర్ణ మద్ధతు తెలిపాను. అందుకే తెలుగు యువత అధ్యక్షునిగా నియామకం చేశారు. తెలుగు దేశంలో ఉంటూనే మీటర్ల బిగింపు, విద్యుత్ చార్జీల పెంపుదలకు నిరస న చేశాను. ఈక్రమంలోనే టీడీపీకి దూరం అయ్యాను.

నవ : తెలంగాణ ఉద్యమం వైపు ఎలా మల్లారు?

కేవీయన్ : 2000 సంవత్సరంలో తెలంగాణ ఉద్యమం ఊపందుకుంది. ఇదే సమయంలో టీఆర్ఎస్ లో ఉంటూ ఉద్యమం కోసం పనిచేశారు.

నవ : ఎమ్మెల్యేగా ఎందుకు అవకాశం రాలేదు?

కేవీయన్ : నేను చాలా సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేయాలని అనుకున్నాను. కానీ మారుతున్న రాజకీయ కారణాల వల్ల సాధ్యం కాలేదు. పొత్తుల వల్ల బలం ఉన్న చోట అవకాశం రాకపోవడంతో నేను కూడా పోటీకి దూరంగా ఉన్నాను. ఆతర్వాత ఎమ్మెల్సీగా ఇస్తా మని మాట తప్పారు. 2006లో టీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కొన్నిరోజులు ఖాళీగానే ఉన్నాను. ఆతర్వాత కాంగ్రెస్ పార్టీకి దగ్గరయ్యాను. 2008లో ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శిగా కూడా పని చేశాను. 2009 లో కాంగ్రెస్‌లోనే ఉంటూ తెలంగాణ ఉద్యమం కోసం పని చేశాను. 2014లో మరోసారి కల్వకుర్తి నుంచి పోటీ చేయాలన్న నా ఆలోచన వంశీచంద్‌రెడ్డి రాకతో నీరుగారింది. 2019లో మళ్లీ ఆయనకే అవకాశం ఇచ్చారు. ఇలా అనేక కారణాల చేత నేను ఎమ్మెల్యే కాలేకపోయాను. చివరికి వంగూరు జడ్పీటీసీగా గెలిచా ను. మునుముందు నా రాజకీయ జీవితాన్ని ప్రజలే నిర్ణయిస్తారు.



జాతీయ న్యాయ సేవా దినోత్సవం

నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో లీగల్ సర్వీసెస్ సంస్థ సెక్రటరీ వింధ్య నాయక్ సీనియర్ సివిల్ జడ్జీ నారాయణపేట లోని శ్రీ సాయికర స్పాండంట్ కళాశాలలో జాతీయ న్యాయ సేవా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ నవంబర్ 9, 1995న అమల్లోకి వచ్చిన లీగల్ సర్వీసెస్ అథారిటీస్ యాక్ట్, 1987 ప్రారంభమైన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నవంబర్ 9న జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని జరుపుకుంటారని అన్నారు. జాతీయ న్యాయ సేవల దినోత్సవం నాడు, రాష్ట్ర న్యాయ సేవల అధికారులచే న్యాయపరమైన అవ గాహన శిబిరాలు నిర్వహిస్తారని తెలిపారు. ఉచిత న్యాయ సహాయం లభ్యత గురించి ప్రజలకు తెలియజేయడానికి, ఇంకా లీగల్ సర్వీసెస్ అథారిటీలు అంది ంచే వివిధ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించబడతాయని, ఇందులో ఇంటింటికీ ప్రచారాలు, న్యాయపరమైన అవగాహన కార్యక్రమాలు, మొబైల్ వ్యాన్‌ల ద్వారా అవగాహన మరియు న్యాయ సహాయం ద్వారా అవగాహన ఉన్నాయి. క్లినిక్‌లు, లీగల్ సర్వీసెస్ వీక్ గ్రామాలలో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించి వారి హక్కులపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించిందని అన్నారు. లోక్ అదాలత్ సేవలు, న్యాయ సేవా సంస్థ చట్టాలపై అవగాహన కల్పించారు. లీగల్ సర్వీస్ డే సందర్భంగా న్యాయమూర్తి విద్యార్థులకు అల్పాహారాన్ని అందజేశారు.

వాలీబాల్ పోటీల్లో సత్తా చాటిన..
జాజాపూర్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో జరిగిన ఎస్ జీ ఎఫ్ అండర్ -14 మండల స్థాయి పోటీలలో నారాయణపేట మండలంలోని జాజాపూర్ గ్రామ విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ నర్సింలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాస్థాయిలో విద్యార్థులు మంచిగా రాణించి పాఠశాలకు, గ్రామానికి జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు. ఎస్ జీఎఫ్ -14 వాలీబాల్ బాలుర విభాగంలో ప్రథమ స్థానాన్ని రేవంత్, హర్షవర్ధన్, కిరణ విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారని, ఎస్ జీ ఎఫ్ -14 వాలీబాల్ బాలికల విభాగంలో ద్వితీయ స్థానంలో త్రివేణి, భవాని, నందిని, సంధ్య జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికకావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం విజయ మధుసూదన్ మంగళ, భాను ప్రకాష్, ప్రతాప్, నరసింహ,శశిరేఖ,శిరీష, శ్రీదేవి, నిర్మల, రఘు రామేశ్వర్ రెడ్డి అభినందించారు.

ఉపాధ్యాయుడికి సన్మానం



నవ తెలంగాణ- క్రిష్టా

కృష్ణ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు సీ. నాగరాజు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆటపాటలతో అలరించి సి నాగరాజు దంపతులను మండలంలోని ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పూలమాలలు, శాలువాలు సత్కరించారు. విద్యార్థులు వీడ్కోలు శుభాకాంక్షలు తెలి పారు.అనంతరం ఉద్యోగులు, నాయకులు వారిని శాలువాలు, పూల మాలలతో సన్మానించి జ్ఞాపికలు అందజేసి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో కలకాలం ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ నిజాముద్దీన్, కాంప్లెక్స్ హెచ్ఎం కిషోర్ కుమార్ పిఆర్టియు జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి, మండల అధ్యక్షులు దండు శేఖర్, ఉపాధ్యాయులు నాగరాజ్, రంగారావు, షహీన్, రేణుక, సంఘాల నాయకులు ఉపాధ్యాయులు ఉన్నారు.

విలువలతో కూడిన విద్యను అందించాలి

- అంతర్జాతీయ ట్రైనర్ జాఫర్ మహమూద్



నవతెలంగాణ - మక్తల్

విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని అంతర్జాతీయ ట్రైనర్ జాఫర్ మహమూద్ సాబ్ అన్నారు. శుక్రవారం మక్తల్ పట్టణం లోని బ్రైట్ స్టార్స్ గ్రామర్ స్కూల్ పాఠ శాలలో విద్యార్థులలో జ్ఞాపక శక్తి సృజనాత్మకత పెంపొందించడానికి నాలుగు రోజుల పాటు వర్క్ షాప్ నిర్వహించారు. విద్యార్థులు చూడకుండా పదాలు చెప్పడం, క్రమ సంఖ్య తో పేర్లు చెప్పడం , క్యాలెండరు లోని దినాలు , తేదీలు చెప్పడం తో పాటు అనేక సృజనాత్మక కృత్యాలు చేశారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. అంతర్జాతీయ ట్రైనర్ జాఫర్ మహమూద్‌సాబ్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కొన్నిదేశాలలో విద్యార్థులకు జ్ఞాపక శక్తి సృజనాత్మకత పెంచడానికి, చాలా సులభంగా ఎలా చదువాలో ఎలా గుర్తుకు పెట్టులోవలో నేర్పించడం కోసం కృషి చేస్తున్నానని అన్నారు. పాఠశాల కరెస్పాండంట్ బిలాల్ ఉర్ రెహమాన్ మాట్లాడుతూ విద్యార్థులకు మంచి విద్య అందించడం , పిల్లలో ఉన్న సృజనాత్మకత బయటకు తీయడానికి ఇలాంటి కార్యక్రమం నిర్వహించామన్నారు. డా ప్రొఫెసర్ బషీర్ అహ్మద్ పాలమూరు యూనివర్సిటీ యంఎడ్ కాలేజీ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు నైతిక విలువలుతో కూడిన విద్య అందించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల యాజమాన్యం హబీబ్ ఉర్ రెహమాన్, షఫీ ఉర్ రెహమాన్ రైచురీ, ప్రిన్సిపాల్ కాహమర్ జహాన్, కో ఆప్షన్ నెంబర్ షంషుద్దీన్ రహీం పటేల్, శాలం, మౌలానా కవి సాబ్ ఖాజీ శామ్సుహిద్దిన్ షబ్, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పలకు ప్లేట్లు, గ్లాసుల వితరణ

నవ తెలంగాణ - మరికల్



మరికల్ మండల కేంద్రంలోని కుర్వ దండు సాయప్ప గురుస్వామి మరికల్ అయ్యప్ప స్వాములకు శుక్రవారం రూ.10 వేలు విలువగల స్టీల్ ప్లేట్లను వితరణ చేశారు. అప్పంపల్లి గ్రామానికి చెందిన సంజనోల్ల విజయ్ కుమార్ రెడ్డి అయ్యప్ప స్వాములకు గ్లాసులను బీరప్ప గుడి సన్నిదానంలో వితరణ చే శారు. అయ్యప్ప స్వాములకు భోజనం ప్లేట్స్, గ్లాసులను అందించి ఉదా రతను చాటుకున్నారు. ఈ సందర్భంగా గురుస్వామికుర్వ జే.లక్ష్మయ్య మాట్లా డుతూ అయ్యప్ప స్వాములకు ప్లేట్స్ గ్లాసులు వితరణ చేసిన దాతలకు వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఆ అయ్యప్ప కృప ఉండాలని స్వాములందరూ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

రెజ్లింగ్ పోటీల్లో రాష్ట్రస్థాయికి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి ఎంపిక

నవ తెలంగాణ - నారాయణపేట



నారాయణపేట మండలంలోని జాజపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఆదిత్య అరిగే రాష్ట్ర స్థాయికి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ నర్సింలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థి హైదరా బాద్ లో జరిగే పోటీలలో ఎంపికైనందుకు పాఠశాల ఉపాధ్యాయ బృందము విజయ, మధు సూదన్, మంగళ, భాను ప్రకాష్ , ప్రతాప్, నరసి ంహ, శశిరేఖ, శిరీష, శ్రీదేవి, నిర్మల, రఘు, రామే శ్వర్ రెడ్డి, వెంకటప్ప విద్యార్థులను అభినందించారు.

సమగ్ర సర్వేను వేగవంతం చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ - నారాయణపేట

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను వేగవంతం చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటి ంటి కుటుంబ సర్వేపై కలెక్టర్ సిక్తా పట్నాయక్ శుక్రవారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలం తో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహి ంచారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా స్టిక్కరింగ్ ఎంతవరకు వచ్చిందని, అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొన్ని గ్రామాలలో స్టిక్కరింగ్ నెమ్మదిగా కొనసాగుతుందని, వెంటనే వేగవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. సూపర్ వైజర్లు మధ్యాహ్నం నుంచి క్షేత్రస్థాయిలో సర్వేను పర్య వేక్షించాలన్నారు. సూపర్ వైజర్లతో డీపీఓ, సీపీఓ లు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సర్వే ను స్పీడ్ అప్ చేసే విధంగా ఆదేశిం చాలన్నారు. ఎంపీడీవోలు, ఎంఈఓ లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సర్వే వేగవంతానికి ఆదేశాలు జారీ చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బెన్ షాలం కు సూచించారు. నింపిన సర్వే ఫారాల వివరాలను ఆయా మండలాల ఎంపీడీవో కార్యాలయాల్లో డాటా ఎంట్రీ చేయించాలన్నారు. డాటా ఎంట్రీకి అవసరమైన కంప్యూటర్లను, ఆపరేటర్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. శని ఆదివారాలలో సర్వే కొనసాగించాలని, సెలవులు లేవని ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై చాలా ఫోకస్ పెట్టిందని, సర్వే ను వీలైనంత త్వరగా ఎలాంటి తప్పులు లేకుండా అన్ని కాలాంశాల వివరాలను నమోదు చేసి పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లాలోవరి, పత్తి కొనుగోళ్లపై కలెక్టర్ అధికారులతో చర్చించారు. జిల్లాలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలలో సన్న, దొడ్డు రకం వడ్ల కొనుగోలుకు రెండు కొం టర్లను పెట్టాలని సూచి ంచారు. జిల్లా అధికారులు కొను గోలు కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు చేయాన్నారు. కేంద్రాలలో బ్యానర్, ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రాలకు అవసరమైన టార్పాలిన్లు పంపిణీ చేయాలని, ఎక్కువ మొత్తంలో కొనుగోలు జరిగిన కేంద్రాలకు టార్పాలిన్ల ను వెంటనే పంపించాలని, కేంద్రాలలో రోజు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు జరిగిందనే సమాచారాన్ని ఏరోజుకారోజు సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు. వీలైనంత తొందరగా కేంద్రాలకు అవసరమైన గన్ని బ్యాగులను సమకూర్చాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని గోదాంలలో నిల్వ చేయాలని చెప్పారు. జిల్లాలోని 5 జిన్నింగ్ మిల్లులలో పత్తి కొనుగోలు ఎలా జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు. మిల్లులలో ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను జిల్లా అధికారులు తనిఖీలు చేసి కొనుగోళ్ల పై పర్యవేక్షణ చేయాలని సూచించారు. సమీక్షలోడీఆర్డీఓ మొగులప్ప, డీపీఓ కృష్ణ, సీపీఓ యోగానంద్, సివిల్ సప్లై మేనేజర్ దేవదాస్, జిల్లా సివిల్ సప్లై అధికారి సుదర్శన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, మార్కెటింగ్



శాఖ అధికారిని బాలమణి తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ..

2025 సం లో భాగంగా నవంబర్ 9, 10 తేదీల్లో ప్రత్యేక క్యాంపైన్ డేస్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. 1-1-2025 నాటికి 18 ఏళ్లు నిండిన యువత ఓటర్లుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ సిక్త పట్నాయక్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం 2025 లో భాగంగా, కొత్త ఓటర్లుగా నమోదు చేసుకునే వారికోసం, మార్పులు, అభ్యంతరాల కోసం నవంబర్ 9, 10 తేదీల్లో ప్రత్యేక క్యాంపైన్ డేస్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంపైన్ లో భాగంగా బూత్ లెవల్ ఆఫీసర్లు తమ బూత్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంటారని, కొత్తగా ఓటర్లుగా నమోదు చేసుకునే వారు స్థానిక బూత్ లెవెల్ అధికారిని సంప్రదించి ఫారం 6 దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అక్టోబర్ 29 న విడుదల చేసిన ఓటర్ ముసాయిదా లో అభ్యంతరాల కోసం ఫారం 7, సవరణలకు ఫారం 8 దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నవంబర్ 28వ తేదీ వరకు దరఖాస్తూ చేసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో voters.eci.gov.in వెబ్ సైట్ ద్వారా కూడా దరఖాస్తూ చేసుకోవచ్చని తెలిపారు.

ఘనంగా సీఎం జన్మదినం



నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని సీవీఆర్ భవన్‌లో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 55వ జన్మదిన వేడుకలను మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహి ంచారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు పంచుకొని సంతోషం వ్యక్తం చేస్తూ సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకు మార్‌రెడ్డి



మాట్లాడుతూ పదకొండు నెలల కాలంలోనే గత బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో నెలకొన్న చీకట్లను పాలద్రోలిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రస్తుతం రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పరుగులు పెడుతున్నదని అన్నారు. ముఖ్యమంత్రి సేవలను కొనియాడారు. కేవలం పద కొండు నెలల్లోనే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో వేలాది ఉద్యోగాలు భర్తీ చేశా రనన్నారు. రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో సిల్క్ యూనివర్సిటీ, స్పోర్ట్స్‌యూనివర్సిటీ తో పాటు ప్రతి నియోజకవర్గంలో ఇంటి గ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే పలు అభి వృద్ధి పనులు మంజూరు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడుతూ ఎమ్మెల్యే డా.చిట్టెం.పర్ణిక రెడ్డి పలుమార్లు ముఖ్యమంత్రిని కలిసి నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయించుకో వడం జరిగిందన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా అభి. వృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసుకొని, వెంటనే పనులను ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. పేట ప్రజల చిరకాల కోరిక పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం మంజూరు చేయడమే కాకుండా పట్టణాలకు దీటుగా పల్లెలను అభివృద్ధి చేసేందుకుగాను నారాయణపేట జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా జిల్లా కాం గ్రెస్ తరపున కుంభం శివకుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో పేట మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, వైస్ చైర్మన్ కె.హన్మంతు, పట్టణ అధ్యక్షుడు ఎండీ. సలీం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు బండి వేణుగోపాల్, సరాఫ్ నాగరాజ్, సీనియర్ నాయకులు ఎండీ. గౌస్, బోయశరణప్ప, మహిపాల్‌రెడ్డి, గొల్లకృష్ణయ్య, వెంకుగౌడ్, బండి ఆనంద్ పాల్గొన్నారు.

నవ తెలంగాణ -మరికల్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదినాన్ని మరికల్ మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు సూర్యమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పేదలకు అర టి పండ్లు పంచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయ కులు సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ నారా యణపేట జిల్లాకు 59వ జీవోను అమలు చేసి ఘనత మన సీఎం ద్వారానే అమలు చేయడం సాధ్యమని అన్నారు. సీఎం నిండు నూరేళ్లు, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలు, అష్టఐశ్వర్యాలతో కలకాలం జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బెలగంది వీరన్న, పట్టణ అధ్యక్షులు హరీష్, పెంట మీద సత్తయ్య, ఎల్ రాములు, రామకృష్ణారెడ్డి, ఆనంద్ కుమార్, మాజీ యువక మండల అధ్యక్షుడు జే మల్లయ్య సురేందర్ రెడ్డి,గొల్ల కృష్ణయ్య, కాటెకొండ ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, టేషన్ రఘు, జీ. గోవర్ధన్, జీ. మల్లేష్, బొంత మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - ఊట్కూ ర్

ఊట్కూర్ మండల కేంద్రంలోని వెలుగు కార్యాల యంలోని దివ్యాంగుల సెంటర్‌లో వికలాంగుల రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బిజ్వర్ నగేష్‌గౌడ్ , రాష్ట్ర నాయకులు అజీజ్ ఖాన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, అనంతరం కేక్ పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఎప్పుడు లేని విధంగా ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యంగులకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. వికాలాంగులకు ఉపాధికి ప్రత్యేక యాప్‌ని తీసుకొచ్చి ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఇచ్చిన మాట ప్రకారం త్వరలో రూ.6000ల పింఛ న్‌ను అందిస్తున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తోటి దివ్యాంగులతో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - నర్వ

నర్వ మండల కేంద్రంతో పాటు మండలంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదినాన్ని కార్యకర్తలు, అభిమానులు,నాయకులు ఘనంగా జరుపుకున్నారు. అంబేద్కర్ కూడలి వద్ద కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెన్నయ్య సాగర్ ఆధ్వర్యంలో నిర్వహి ంచిన జన్మదిన వేడుకల్లో ఆయా గ్రామాల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి సీఎంకుశుభాకాంక్షలు తెలిపారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి, స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డి కృష్ణ రెడ్డి, జగన్మో హన్ రెడ్డి,రవీందర్ రెడ్డి, శరణప్ప,ఎన్ వివేక వర్ధన్ రెడ్డి,ఎన్ శ్రీనివాసరెడ్డి,పి హనుమంత్ రెడ్డి, మహేష్, అశోక్, రవి, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - మక్తల్

కాంగ్రెస్ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠా యిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షుడు గణేశ్ కుమార్, నూరుద్దీన్ పాల్గొన్నారు .

నవ తెలంగాణ - క్రిష్టా

సీఎం రేవంత్ రెడ్డి జన్మనాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని క్షిరాలింగేశ్వర దేవాలయ ఆవరణంలో కాంగ్రెస్‌నాయకులు, కార్య కర్తలు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రె స్ అధ్యక్షులు పల్లె సురేష్, మైనారిటీ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్, ఎన్ ఎస్యుఐ అధ్యక్షులు వాలి షైక్, అమ్రేష్ గౌడ, మం జూర్, బాబు అలీ ఖాన్ కృష్ణ మద్దూర్ వెంకటేష్ మహబూబ్ నవీన్ ఆకాష్ సురేష్ మహదేవ్ పాల్గొన్నారు.







నాణ్యమైన విద్య అందించాలి : ఎంఈఓ

నవతెలంగాణ - నర్వ

నర్వ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని శుక్రవారం మండల విద్యాధికారి రామకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినుల కోసం తయారు చేసిన భో జనం నాణ్యతను, మరుగుదొడ్లు, విద్యార్థుల సామర్థ్యాలతో పాటు తదితర మౌ లిక వసతులను పరిశీలించారు. పాఠశాలలో సౌకర్యాలు, సమస్యలను విద్యార్థి నులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిం చడంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలని ఎస్ ఓ శిరీషను ఆదేశించారు.



కాంగ్రెస్‌లో చేరిక ..



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట పట్టణానికి చెందిన మాజీ బీజేపీ కౌన్సిలర్ సూర్యకళ భర్త సీనియర్ బీజేపీ నాయకులు రాంరెడ్డి శుక్రవారం సీవీఆర్ భవన్‌లో మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కే.శివకుమార్ రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీ లోకి స్వచ్ఛందంగా చేరినట్లు తెలిపారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల నాటికి కాంగ్రెస్ పార్టీని సంస్థ గతంగా మరింత బలోపేతం చేస్తామని కుంభం శివకుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, వైస్ చైర్మన్ కోణంగేరి హన్మంతు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ. సలీం, సీనియర్ నాయకులు బండి వేణుగోపాల్, డైరెక్టర్ బోయ శరణప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలకు అండగా.. షీ టీం

- షీ టీమ్ పోలీసులు



నవ తెలంగాణ - ఊట్కూర్

ఆడపిల్లలకు అడంగా షీ టీం పోలీసులు ఉంటారని షీ టీం పోలీస్‌లు అన్నారు శుక్రవారం మండల కేంద్రమైన ఊట్కూర్ లోని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా షీ టీం పోలీసులు బాల్‌రాజు మాట్లాడుతూ ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు ..ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా పరిధిలో మహిళలను, ఆడపిల్లలను లైంగికంగా.. మానసికంగా వేధించిన అలాంటి వారి సమాచారం నారాయణపేట జిల్లా షీ టీం పోలీసులకు సమాచారం ఇవ్వాలని , అలాంటి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని షీ టీం పోలీసులు అన్నారు. విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఆడపిల్లలను వేధిస్తే సమాచారం ఇవ్వాలని, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, ఎదికంగా సెల్ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, సైబర్ నేరాలు, మహిళల రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భరోసా సెంటర్ కు సంబంధించిన విషయాలు, ట్రాఫిక్ నియమాలు తదితర విషయాలపై విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించారు.అమ్మాయిలు ఆపద సమయంలో, ఎవరైనా ఇబ్బందులకు గురి చేసిన వెంటనే జిల్లా షీటీమ్ పోలీసుల నెంబర్ 87126 70398 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అలాంటి వ్యక్తుల పై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థినులు సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని,సెల్ ఫోన్ వినియోగం వల్ల అనేక అనర్థాలు ఏర్పడతాయన్నారు. చిన్నపిల్లలకు, మైనర్ల రక్షణార్థం, వారికి కౌన్సిలింగ్ ఇవ్వడానికి, షెల్టర్ ఇవ్వ డానికి నారాయణపేట జిల్లా కేంద్రంలో భరోసా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగి ందని, మహిళలు భరోసా సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీం పోలీసులు చెన్నయ్య, భరోసా సెంటర్ టీం ప్రమీల, దేవి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, ఉట్కూర్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని..
గుర్తు తెలియని వ్యక్తి మృతి

నవ తెలంగాణ - క్రిష్టా



గుర్తు తెలియని వాహనం ఢీకొని.. గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన నారాయణపేట జిల్లా గుడె బల్లూరు గ్రామ పంచాయతీ శివారులో శుక్రవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తు తెలియని వ్యక్తి రోడ్డుపై నడిచి వెళ్తుండగా గుర్తు తెలియని భారీ వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామస్తులు పోలీ సులకు సమాచారం అందించగా.. సంఘటన స్థలానికి చేరుకొని ఎస్ఐ నవీద్ తన సిబ్బంది చేరుకున్నారు. వివరాలు సేకరించి కేసు నమోదు చేసి మృతదేహాన్ని మక్తల్ ప్రభుత్వ అస్పత్రి తరలించి దర్యాప్తు చేస్తామని ఎస్ఐ తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ-గద్వాల
శనివారం | నవంబర్ 09, 2024 | www.navatelangana.com

ఘనంగా ముఖ్యమంత్రి జన్మదినం



నవతెలంగాణ - జోగులంబ గద్వాల/ మల్దకల్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదినాన్ని శుక్రవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు.. క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు.కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్,మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు , మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్స్ మురళి, నాగిరెడ్డి నరహరి శ్రీనివాసులు, షకుర్, శ్రీను, నరహరి గౌడ్, రామకృష్ణ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు ..

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు ఆదిశిలా క్షేత్రం స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మల్దకల్ తిమ్మప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కాంగ్రెస్ గద్వాల్ నియోజకవర్గ నాయకులు సరితా తిరుపతయ్య ఆదేశాల మేరకు.. పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరవాయి కృష్ణారెడ్డి, చీకిన , మల్దకల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కులగణన చారిత్రాత్మకం

- కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలిఆచారి



నవతెలంగాణ- అయిజ రూరల్

ప్రభుత్వం చేపట్టిన కులగణన చారిత్రాత్మకం అని కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచా రి అన్నారు. శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమా వేశంలో ఆయన మాట్లాదారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న రాష్ట్రంలో బీసీల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ ఏనాడు ప్రభుత్వాలు బీ.సీ ల గణాంకాలు చేయకుండా వీరి వెనుకబాటు తనానికి కారకులయ్యారని గ్రహించిన ఎఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచన విధానంతో రాష్ట్రంలో కులగణన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రారంభించారన్నారు. అంతేగాక రాష్ట్రంలో చెట్టుకు, గుట్టకు, లెక్కలు ఉన్నాయి. బీసీ గణాంకాలకు లెక్కలు లేవని, ఈ కారణం చేత బీసీలు సామాజికంగా, విద్యాపరంగా ,ఆర్థిక పరంగా వెనుకబడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కుల గణాంకాల ఆధారంగా బీ.సీ లకు చట్టపరమైన రిజర్వేషన్లు ఇవ్వాల్సిన ప్రభుత్వాలు గతకొన్నేళ్లుగా బీసీలను వెనకబాటు తనానికి గురి చేశారన్న విషయాన్ని గ్రహించాలన్నారు.

సభ్యత్వ నమోదు



నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం గుడ్డెందొడ్డి గ్రామాలలో శుక్రవారం అఖిల భారత మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కాంగ్రెస్ మండల నాయకులు కుర్వ శ్రీనివాసులు, గుడ్డెందొడ్డి నర్సిం హులు,ఓ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి ఆధ్వర్యంలో ప్రారం భించారు. మొబైల్ యాప్ ద్వారా మహిళలు పెద్దఎత్తున సభ్యత్వ నమోదు చేసు కున్నారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ మండల నాయకులు కుర్వ శ్రీనివాసులు, గుడ్డెందొడ్డి నర్సింహులు, మాజీ సర్పంచ్ సత్యన్న, మాజీ ఎంపీ టీసీ సహదేవుడు, కుర్వ పల్లన్న,హరిజన శివన్న, జయన్న నర్సింహులు మహిళలు తదితరులు ఉన్నారు.

శవం పై ఉన్న బంగారం మాయం ..
గద్వాల మార్చురీలో ఘటన

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీలో ఉన్న శవంపై బంగారు చోరి జరిగిన సంఘటన వెలుగులోకి వచ్చింది. గద్వాల జిల్లా గద్వాల మండలం గోనుపాడు గ్రామానికి చెందిన మహిళ గురువారం ప్రమాదవశాత్తు మృతి చెందింది. మృతురాలు శవాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో పోస్టుమార్టం నిమిత్తం ఉంచారు. మృతిచెందిన గొనుపాడు మెరిసా మృతదేహంపై ఉన్న పొలం బంగారం చోరీకి గురైనట్లు బంధువులు తెలిపారు. మార్చురీలో ఉన్న బంగారు చోరీకీ గురికావడంతో అవాక్కయి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఎంవీ ఫౌండేషన్ కార్యక్రమాలపై ..
అవగాహన కల్పించాలి

- ఎంవీఎఫ్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ సాయికుమార్

నవతెలంగాణ - గట్టు

ఎంవీఎఫ్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్‌ల సమావేశం నిర్వహి ంచారు ఈ సమావేశంలో ఎంవీ ఎఫ్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ సాయి కుమార్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ కమిటీ పాఠశాలల వారీగా వారు చేస్తున్న కార్యక్రమాలపై అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని పిల్లలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పై, ప్రస్తుతం ఎంవీఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని ఎం వీ ఎఫ్ ఫౌండేషన్ వాలం టీర్లకు సూచించారు. పాఠశాలల వారీగా ఇప్పుడు చేస్తున్న సర్వే కార్యక్రమాలపై కూడా ఉపాధ్యాయులదానిపై కూడా అడిగి తెలుసుకోవాలన్నారు. మండలంలో ఆడపిల్లల ఎదుర్కొంటున్న సమస్యలు వివరించారు. పాఠశాలకు కనీసం వారానికి ఒక్కసారైనా పాఠశాల వైపు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలోని పాఠశాలల వారీగా చైర్మన్లు ఏపీఎం సాంబశివుడు, సీఆర్పీఎఫ్ కో కన్వీనర్ మహేశ్వరమ్మ , అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్లు , ఎంవీఎఫ్ ఫౌండేషన్ విద్యా వాలంటరీలు పాల్గొన్నారు .

పాగుంట లక్ష్మీవెంకటేశ్వరస్వామి
ఆలయంలో పూజలు

నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల నియోజకవర్గం కే.టీ దొడ్డి మండలంలోని పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా శుక్రవారం బీఆర్ఎస్ నాయకుల ఆహ్వాన మేరకు.. దేవాలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, స్వామివారి ఆశీస్సులను పొందారు.. బాసుహనుమంతు నాయుడును ఆలయ అర్చకులు,పార్టీ నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, శేకర్, నాయుడు తిరుమలేష్, మునిమౌర్య, రాజు, ఎస్.రాము, పరశురాముడు, తిమ్మప్ప గౌడ్, సామేలు, కృష్ణారెడ్డి, రవి, నల్లగట్ల రాముడు,రాజు, గంగాధర్, కామేష్ , నాయకులు , కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో.. మాజీ జెడ్పీటీసీ

ధరూర్ : గద్వాల నియోజకవర్గంలోని వివాహ వేడుకల్లో.. ధరూర్ మాజీ జెడ్పీటిసి పద్మావెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వది ంచారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశ వేడుకల్లో..బీఆర్ఎస్ నాయకులు

మండలంలోని కోతుల గిద్దగ్రామంలో రాములు, గద్వాల పట్టణంలోని నది అగ్రహారం నాగరాజుల నూతన గృహప్రవేశాల్లో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హనుమంతునాయుడు హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట నూర్ పాషా,శ్రీరాములు, శేఖర్ నాయుడు, ముని మౌర్య, గంజి పేట రాజు, ధరూర్ వెంకటేష్ నాయుడు, ఎస్.రాము, పరశురాముడు, తిమ్మప్ప గౌడ్, సామేలు, నల్లగట్ల రాముడు, రాజు, గంగాధర్, కామేష్ ఉన్నారు.

మైనర్ బాలిక వేధింపుల్లో.. ఒకరికి రిమాండ్

జోగులాంబ గద్వాల : జోగులాంబ జిల్లాలోని ఒక ప్రభుత్వ కళాశాలలో అథితి అధ్యాపకుడిగా తనకు ఉద్యోగం కావలంటు కళాశాలకు వచ్చిన ఆంజనేయులు అనే వ్యక్తి అక్కడే ఉన్న మైనర్ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో అక్కడున్నవారు గద్వాల పోలీసులకు తెలపడంతో అక్కడకి చేరుకున్న పోలీసులు అంజనేయులు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

సర్టిఫికేట్ల ధ్రువీకరణకు తప్పని తిప్పలు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వివిధ అవసరాల నిమిత్తం సర్టిఫికేట్ల కోసం మీ సేవలో దరఖాస్తు చేసి వాటిని పరిశీలించి ధ్రువీకరించేందుకు దరఖాస్తు ఫారాలను తహసీల్దార్ కార్యాలయంలో ఇవ్వగా వాటికి సంబంధించిన సిబ్బంది పరిశీలించి నిర్ణీత కాలవ్యవధిలో అప్రూవల్ చేయాల్సి ఉండగా తీవ్ర అలసత్వం, నిర్లక్ష్యం కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ ంటు న్నట్లు దరఖాస్తుదారులు పేర్కొంటున్నారు. నెలల తరబడి అప్రూవల్ రాకపో వడంతో కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తుందని వాపో యారు. ఫ్యామిలీ మెంబర్షిప్ సర్టిఫికెట్ కుల , ఆదాయ , మరణ ధ్రువపత్రాలను వివిధ అవసరాల కోసం దరఖాస్తు చేయగా సిబ్బంది నిర్లక్ష్యంతో వివిధ రంగాలలో అనేక అవకాశాలను కోల్పోవాల్సి వస్తుందని దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా మామూళ్లు ముట్ట చెప్పిన వారికి వెం టనే సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ఉన్నతా ధికారులు స్పందించి సత్వరమే న్యాయం చేయాలని దరఖాస్తుదారులు కోరుతున్నారు.

సమగ్ర సర్వే పూర్తి చేయాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులంబ గద్వాల

జిల్లాలో నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల, సమగ్ర ఇంటింటి లిస్టింగ్ పనులను నేటితో పూర్తి చేయాలని కలెక్టర్ బీ. ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం గద్వాల మున్సిపల్ పరిధిలోని న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఎన్యూమరేటర్ల నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి ఇంటికి స్టికర్ వేసారా లేదా అని పరిశీలించారు. ఇంకా ఎన్ని ఇండ్లు మిగిలి ఉన్నాయనీ మున్సిపల్ మేనేజర్‌ను అడగగా ఆయన మ్యాప్ ద్వారా పూర్తి వివరాలను కలెక్టర్‌కు వివరించారు. పూర్తి కానీ వార్డులన్నీ ఈ రోజు పూర్తిచేయాలని సూచించారు. సర్వేకి అవసరమైన ఫారాలు, ఇతర సామాగ్రి, సందేహాలు తదితర అంశాలపై మరోసారి ఎన్యూమరేటర్లకు కలెక్టర్ స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, తహసీల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ మేనేజర్ ఎల్లారెడ్డి, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

బాలలకు స్వేచ్ఛాయుత వాతావరణం..
కల్పించడం సామాజిక బాధ్యత





బాలలకు స్వేచ్ఛాయుత వాతావరణం.. కల్పించడం సామాజిక బాధ్యత అని కలెక్టర్ బీ.ఎం.సంతోష్ అన్నారు. బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో బాలల హక్కుల పరిరక్షణకు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటగా కలెక్టర్ బీ.ఎం. సంతోష్, ఐఏఎస్ సంతకం చేసి బాలలకు చదువు కునేందుకు స్వేచ్ఛాయుతమైన వాతావరణం కల్పించడం సామాజిక బాధ్యత అని అన్నారు. అదేవిధంగా బాలల హక్కుల పరిరక్షణ కోసం సమాజంలో ఉండే ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు, జెడ్పీ సీఈవో కాంతమ్మ, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, సీడబ్ల్యూసీ మెంబర్ జయభారతి, లేబర్ ఆఫీసర్ మహేష్, బీసీ ఎస్సీ వెల్ఫేర్ అధికారులు రమేష్ బాబు, సరోజ, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ప్రియాంక, స్పోర్ట్ ఆఫీసర్ ఆనంద్, డీసీపీఓ నరసింహ, సీడీపీఓలు హేమలత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ప్రేమోన్మాదిని కఠినంగా శిక్షించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

ప్రేమ పేరుతో మైనర్ బాలికను వేధించడమే కాకుండా ఆమె తండ్రి మృతికి కారణమైన వినోద్ కుమార్ అనే యువకుడిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ. వెంకటస్వామి డిమాండ్ చేశారు . శుక్రవారం మృతి చెందిన హమాలీ కార్మికుడు పరశురాం మృతదేహానికి నివాళులర్పించి బాధిత కుటుంబానికి హమాలీ సంఘం తరపున ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్వాల పట్టణంలోని గజ్జలమ్మ విధికి చెందిన మైనర్ బాలికను ప్రేమపేరుతోవినోద్ కుమార్ వేధించే వారని అన్నారు. బాలిక ఇంటికి వచ్చి అసభ్య ంగా ప్రవర్తించడమే కాకుండా కుటుంబ సభ్యులను సైతం బెదిరించారని అన్నారు. గతంలో కూడా యువకుడు మైనర్ బాలిక పై వేధింపులకు పాల్పడితే పెద్ద మషుల సమక్షంలో పిలిపించి మాట్లాడిన ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు. యువకుడు ఏకంగా బాలిక ఇంటికి వచ్చి భౌతిక దాడికి ప్రయత్నించడంతో అవమాన భారాన్ని తట్టుకోలేక మైనర్ బాలిక తండ్రి రైలు పట్టాలపై పడుకుని ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు. మైనర్ బాలిక తండ్రి మరణానికి కారణమైన వినోద్‌కుమార్ అనే యువకుడిని చట్ట ప్రకారం శిక్షించాలని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్‌తో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షుడు బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి రంగన్న , కార్మికులు ఆంజనేయులు, రఘు, గజేంద్ర, నరసింహ, బాలరాజు, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

బాలిక మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ధర్నా



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మైనర్ బాలిక వడ్డే రాజేశ్వరి మృతికి కారణమైన వారిని అరెస్టు చేయాలని శుక్రవారం అఖిల పక్ష, ప్రజా సంఘాలు నిరసన, ధర్నాలు కార్యక్రమాలు నిర్వహించాయి.ఈ సందర్భంగా వామపక్ష ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ బండ్ల రాజశేఖర్‌రెడ్డిని అరెస్టు చేయకుండా పోలీసు అధి కారులు కాలయాపన చేస్తున్నారని పైగా న్యాయం కోసం చేసే ధర్నాలకు అనుమతులు అడిగితే ఇవ్వకుండా పరోక్షంగా నిందితులకు సహకరిస్తున్నట్లు అనుమానం కలుగుతోందన్నారు.పాతబస్టాండ్‌లో పెద్ద ఎత్తున వడ్డే రాజేశ్వరికి న్యాయం జరగాలని నింది తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ నిరసన ధర్నా చేపట్టారు. పోలీసులు ప్రజా ప్రతి నిధులు ప్రజలకోసం కాకుండా నిందితుల పక్షాన నిలబడడం ప్రజాస్వామ్యం తలదించుకునేలా ఉంద న్నారు. ఇలాంటి వైఖరినీ పోలీసులు కొనసాగిస్తే డీఎస్పీ, ఎస్పీ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పోరాటం చేయాల్సి వస్తుందని పేర్కొన్నారు. పోలీసు క్లూస్ టీమ్ లకు ఇప్పటి వరకు నిందితుల గురించి ఎలాంటి సమాచారం దొరకలేదంటే నమ్మశక్యంగా లేదన్నారు. ఇప్పటికైనా డీఎస్పీ, ఎస్పీ సిరియస్ గా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ అన్ని సంఘటనలపై మానవ హక్కుల, మహిళా హక్కుల కమీషన్ తో పాటు డీజీపీని కూడా కలసి పిర్యాదులు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో నగర్ దొడ్డి వెంకట్రాములు, ఆంజనేయులు, వెంకటస్వామి, జ్యోతి, ప్రభాకర్, రాజేశ్వరి తల్లి కవిత వారి కుటుంబ సభ్యులు, వాల్మీకి, వినోద్, సుభాన్, అరుణ, తిన్నార్ మల్లన్న టీమ్ ప్రవీణ్, వడ్డెర సంఘం నాయకులు,ప్రకాష్, ఆంజనేయులు, కుమార్,కిష్టన్న, రేణుకా,నరసింహ అశాన్న ల తోపాటు వివిధ ప్రజా సంఘాలు పార్టీల నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని బిజ్జారం గ్రామ వడ్డె రాజేశ్వరి మృతికి కారకులైన నిందితుడిని ఇంతవరకు అరెస్టు చేయక పోవడం సిగ్గుచేటని, దీని వెనుక రాష్ట్ర ప్రభుత్వ హస్తం ఉన్నట్లు తెలుస్తోందని బాసు హనుమంతు నాయుడు ఆరోపించారు. శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని బిజ్వారం గ్రామానికి చెందిన వడ్డె రాజేశ్వరి కుటుంబాన్ని పార్టీ నాయకులతో కలిసి ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ అధికారం చేపట్టినప్పటి నుంచి మహిళలపై అఘాయిత్యలు పెరిగి పోయాయన్నారు. వడ్డే రాజేశ్వరి కుటుంబానికి న్యాయం జరగకపోతే ఈ విషయంపై త్వరలోనే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేయటమే కాకుండా వడ్డె రాజేశ్వరి మృతికి కారకులైన బండ్ల రాజశేఖర్‌ను అరెస్టు చేసేంత వరకు భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో పోరాడుతామన్నారు. మైనర్ బాలిక మృతికి కారకులైన వారిని తక్షణమే పోలీసులు అరెస్ట్ చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నూర్‌పాషా,శ్రీ రాము లు, శేఖర్ నాయుడు, తిరుమలేష్, ముని మౌర్య, గంజిపేట రాజు, రాము, పరుష రాముడు, తిమ్మప్ప గౌడ్, మెకానిక్ గోవిందు, గోపాల్, వెంకటేష్, సామే లు, సిద్ధూ, అంజి, రాము, రాజు, నల్లగట్ల రాముడు, గంగాధర్, కామేష్ తది తరులు పాల్గొన్నారు.





పదిలో ఉత్తమ ఫలితాలు..
సాధించే దిశగా కృషి చేయాలి

- ప్రభుత్వ పరిసర విభాగ అధిపతి శ్రీనివాస్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా ప్రభుత్వ పరిసర విభాగ అధిపతి శ్రీనివాస్ తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు , కేజీబీవీల స్పెషల్ ఆఫీసర్లకు బాల భవన్‌లో జరిగిన ఎస్-ఎస్‌సీ యాక్షన్ ప్లాన్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జరగబోయే వచ్చే సంవత్సరం జరగబోయే పదవ తరగతి పరీక్షలలో(ఎస్సెస్సీ 2025) జిల్లాలో విద్యార్థులు అధిక శాతంలో ఉత్తీర్ణత సాధించేందుకు ప్రతి స్కూల్ టీచర్ కృషి చేయాలని, తల్లిదండ్రులు కూడా సహకరించాలని తెలిపారు. వందల నోడల్ ఆఫీసర్ విష్ణువర్ధన్ ఎస్ఎస్‌సీ ప్రత్యేక కార్యచరణను వివరించారు. అనంతరం నేషనల్ అసిస్మెంట్ సర్వే కొరకు మూడు, ఆరు , తొమ్మిది తరగతుల విద్యార్థులను సన్నద్ధం చేయాలని జిల్లా విద్యా సమన్వయ అధికారి ఎస్తేర్ రాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్లు నరేష్ ,బాలాజీ, కృష్ణకుమార్ ప్రహరీ క్లబ్బులను వివరిస్తూ వివిధ విద్యా సంబంధిత కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా అధికారులు సురేష్, అశోక్‌కుమార్, నరసింహ, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భవానీ ఆలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలోని భవానీమాత దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీసహస్రార్జున మహారాజ్ జయంతి మహోత్సవం సందర్భంగా ఎస్ఎస్‌కే సమాజ్ సభ్యులు అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శ్రీసహస్రార్జున మహారాజ్ చిత్ర పటానికి పూజలు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌కే సమాజ్ అధ్యక్షుడు కేపీ అంబుసా, ఈర న్న పీ. శీను , లక్ష్మణ్ , చంద్రమోహన్, అంబదాస్ , సురేష్, శివుడు , ఎం చందు కె వినోద్ ఎన్ రాము యూత్ సభ్యులు పాల్గొన్నారు.

బస్సుల కోసం విద్యార్థుల రాస్తారోకో

నవ తెలంగాణ - అయిజ రూరల్

మున్సిపాలిటీ పరిదిలోని పర్దిపురం గ్రామ విద్యార్థులు బస్సుల కోసం శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ప్రతి రోజు ఆర్టీసీ బస్సులు సమయానికి రాక, వచ్చిన బస్సులను ఆపకుండా వెళ్లడంతో ప్రతి రోజు పాఠశాల సమాయానికి వెళ్లలేని పరిస్థితి మొదటి సబ్జెక్ట్ క్లాస్ జరిగిన తర్వాత స్కూళ్లకు వెళ్లే పరిస్థితి నెలకొందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్టీసీ బస్సులు సమయానికి రాకపోవడం ఒక సమస్య అయితే మరో బస్సు వచ్చిన పిల్లల్ని ఎక్కించుకునే పరిస్థితి లేక ఆగ్రహించిన విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు కలిసి రోడ్డుపై బైఠాయించారు. అధికారులు స్పందించి బస్సులు సమయానికి వచ్చేవిధంగా చూడడంతో పాటు వచ్చిన ప్రతి బస్సును నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాల ట్యాంక్‌లో కలుషిత నీరు

- చనిపోయిన కప్పలు,బల్లులు, బొద్దింకలు,కీటకాలు
- ట్యాంకును శుభ్రంచేయని పాఠశాల సిబ్బంది
- అదే నీటినే తాగుతున్న విద్యార్థులు
- కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రుల వేడుకోలు

నవతెలంగాణ - మల్దకల్

మండలంంలోని అడవి రావులచెరువు ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన తాగునీటి ట్యాంకులో కప్పలు, బల్లులు, బొద్దింకలు, కీటకాలు చనిపోయిన తాగునీటిని విద్యార్థులు , పాఠశాల సిబ్బంది తాగుతున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే... మల్దకల్ మండలంలోని అడవి రావులచెరువు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన తాగునీటి ట్యాంకులో గత కొంతకాలంగా చనిపోయిన బల్లులు,కప్పలు,బొద్దింకలు,కీటకాలు చనిపోయిన తాగునీటిని విద్యార్థులు నిత్యం తాగుతున్నా పాఠశాల ఉపాధ్యాయులు మాత్రం చూసిచూడనట్లుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు భోజనం సమయం భోజనం తర్వాత నిత్యం తాగునీరు త్రాగడం ద్వారా విద్యార్థులకు అస్వస్థతకు గురై ఏదైనా జరగరానిది జరిగితే దానికి బాధ్యత ఎవరిదని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. కలెక్టర్ స్పందించి పాఠశాల ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. గత కొంతకాలంగా ఇలాగే తాగునీరు కలుషితమై ఉండటంతో పలుమార్లు సంబంధిత అధికారులు, టీచర్ల దృష్టికి తీసుకువెళ్లినట్లు విద్యార్థి తండ్రి రాముడు తెలిపారు. వెంటనే చేయిస్తామని చెప్పి కూడా చాలా రోజులు కావస్తుంది ఇప్పటివరకు నీటి ట్యాంక్ ని శుభ్రం చేయలేదని పేర్కొంటున్నారు. ఎందుకురా వాటర్ బాటిల్ ఇంటినుంచి తీసుకుపోతున్నావని అడుగగా అక్కడ నీరు చాలా గలీజ్‌గా ఉన్నాయి అమ్మ అని చెప్పినట్లు విద్యార్థి తల్లి పార్వతమ్మ తెలిపారు. నీటి ట్యాంకులను వంట రూంలో ఉన్న చెత్తచెదారాన్ని బాగా క్లీన్ చేయించేవారు



కానీ కొత్త టీచర్లు వచ్చినప్పటి నుంచి ఈ పనులపై దృష్టి పెట్టడం లేదని పాఠశాల విద్యార్థి తండ్రి దర్శిల్లి తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిట్ హెచ్‌ఎం, ఎంఈఓ సురేష్ మాట్లాడుతూ ఇప్పటివరకు తమ దృష్టికి రాలేదని, ఇప్పుడు తమ దృష్టికి వచ్చిందని, టీచర్లకు చెప్పి దానిపై దృష్టి సారిస్తానని అన్నారు.సంబంధిత హెడ్మాస్టర్‌కు ఫోన్ చేసి వెంటనే దాన్ని క్లీన్ చేయించాలని ఆదేశిస్తానని తెలిపారు. ఎంఈఓ సురేష్‌కు కేటీదొడ్డి, మల్దకల్ మండలం ఎంఈఓగా ఉండటంతో ప్రతి స్కూలు తిరగడానికి ఇబ్బందిగా ఉందని, దీంతో ఇలాంటి పొర పాట్లు జరుగుతున్నాయని, ఇకపై ప్రతి పాఠశాలను సంద ర్శించి సంఘటనలు జరగకుండా చూసుకుంటామని తెలిపారు.



